CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 40 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 22 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 40 PAGES : 12 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : HYDERABAD MON 22 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

- సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

వివరాలు 2లో..

- ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలపై కేసీఆర్ కామెంట్స్
- ఇటీవల తెలంగాణలో ముగిసిన పంచాయతీ ఎన్నికలు
- 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థుల విజయం
- పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్

కేసీఆర్ ఇప్పటికైనా బయటికొచ్చారు... సంతోషం!

- కేసీఆర్ ప్రెస్ మీట్
- అసెంబ్లీలో చర్చకు రావాలంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం
- నీటి వాటాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపణ
- కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదన

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రెస్ మీట్ పై స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడిన ఆయన, కేసీఆర్ మళ్లీ ప్రజల ముందుకు రావడం సంతోషకరమని, ఆయన అసెంబ్లీకి వచ్చి పాలనపై చర్చించాలని సూచించారు. నీటి వాటాల విషయంలో కేసీఆర్ హయాంలోనే రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. “811 టీఎంసీల నికర జలాల్లో మనకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి, మూడు జిల్లాలకు కేసీఆరే మరణశాసనం రాశారు” అని తీవ్రంగా విమర్శించారు. ఏపీ జలదోపిడీకి కేసీఆర్ సహకరించారని, తాము 71 శాతం వాటా కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. జనవరి 2 నుంచి కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదించారు.“మీ పాలన, మా పాలనపై చర్చిద్దామంటే కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. ఆయన అసెంబ్లీకి రావాలి, ఆయన గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లదు” అని హామీ ఇచ్చారు.ప్రాజెక్టుల విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలు, నిపుణుల కమిటీ సలహాల మేరకే ముందుకెళ్తున్నామని సీఎం స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ నేతలకు అనుమానాలుంటే, నిజనిర్ధారణ కమిటీని వేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన

పెన్ పవర్ డెస్క్:సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని

వివరాలు 2లో..



పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

- కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం
- పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ
- దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్

హైదరాబాద్ పెన్ పవర్::తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండ ˜గట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం

వివరాలు 2లో..

కృష్ణా జలాల విషయంలో పాలమూరును మోసం చేసింది మీరే

కేసీఆర్‌కు మంత్రి ఉత్తమ్ కౌంటర్

హైదరాబాద్ పెన్ పవర్:కృష్ణా జలాల విషయంలో పాలమూరు ప్రజలను మోసం చేసింది మీరే నని కేసీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు విషయంలో, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ వ్యాఖ్యలు అబద్ధాలని అన్నారు.

వివరాలు 2లో..

అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- శాటిలైట్ ప్రొపల్షన్ ట్యాంకు నుంచి గ్యాస్ లీక్
- ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి పడిపోయిన శాటిలైట్
- మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించే అవకాశం

హైదరాబాద్ పెన్ పవర్: కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది.

వివరాలు 2లో..

ఆర్‌ఎస్‌ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు

- కోల్ కతాలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు
- హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ఆర్‌ఎస్‌ఎస్ పట్ల చాలామందిలో అపోహలు ఉన్నాయని వెల్లడి
- సంఘ్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని ఉద్ఘాటన
- హిందూ సమాజ శ్రేయస్సే సంఘ్ లక్ష్యమని స్పష్టీకరణ

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు. బీజేపీలో అనేకమంది నాయకులు ఆర్ఎస్ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్ఎస్ఎస్ ను

వివరాలు 2లో..

తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందన్న సీఈసీ
- బీహార్‌లోని విజయవంతమైన నమూనాను ఇక్కడ అమలు చేయనున్నట్లు వెల్లడి
- భారత ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని వ్యాఖ్య
- పట్టణ ఓటర్ల ఉదాసీనత వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని స్పష్టం

వివరాలు 2లో..

ప్రతి ఒక్కరిని విచారించాలి ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ కీలక నిర్ణయం

హైదరాబాద్ పెన్ పవర్: : తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని

వివరాలు 2లో..

గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

- మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్
- జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ
- మావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగం
- ఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు
- ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

వివరాలు 2లో..

చార్జీలు పెంచిన రైల్వే శాఖ... ఎప్పటి నుంచి అమలు అంటే...!

- టికెట్ ధరలు సవరించిన భారతీయ రైల్వే శాఖ
- స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరలు యథాతథం
- వివిధ కేటగిరీల టికెట్ ధరలపై ఓ మోస్తరు పెంపు

హైదరాబాద్ పెన్ పవర్:భారతీయ రైల్వే శాఖ టికెట్ ధరలను సవరించింది. ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం పొందడమే లక్ష్యంగా, టికెట్ ధరలను పెంచింది. పెంచిన ధరలు డిసెంబరు 26 నుంచి అమల్లోకి వస్తాయని రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తాజా ధరల సవరణ ప్రకారం... 215 కిలోమీటర్ల వరకు జనరల్ టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

తెలుగుకు 'వేదం' ఎనలేని సేవ

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్రవ్మాయమున క్రొత్త యుగమును సూచిక అయింది.వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయనచూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపినా మార్గములు అనేకాలు.నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం.సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు , నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి...వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థవంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతంలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించేవారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్తమాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త వ్యాఖ్య శతాధిక వసంతాల ను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద - సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరుల అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనముతానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వతంత్ర స్వతంత్ర', 'మహామహోపాధ్యాయ', 'విద్యాదానవ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఇక మౌనంగా ఉండేదిలేదని, బహిరంగ సభలు నిర్వహించి నీళ్ల కోసం నిలదీస్తామని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి ఇప్పటికైనా బయటపడాలంటే, కొట్లాడి మన నీటి వాటా సాధించుకోవాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శించారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్రబాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని అన్నారు.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలపై కేసీఆర్ కామెంట్స్

తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందడం తెలిసిందే. దీనిపై పార్టీ అధినేత కేసీఆర్ స్పందించారు. నేడు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. పంచాయతీ

ఎన్నికలు పార్టీ గుర్తులపై జరిగి ఉంటే బీఆర్ఎస్ సత్తా తెలిసేదని వ్యాఖ్యానించారు. అధికార గర్వంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ అహంకార ధోరణి ప్రదర్శించలేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఏదేమైనా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మెరుగైన ఫలితాలు వచ్చాయని, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని అన్నారు.

తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (%×=%) విషయంలో తెలంగాణ త్వరలో దేశానికే ఆదర్శంగా నిలవనుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) సమావేశంలో ఆయన మాట్లాడారు. తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే జరగనుందని తెలిపారు. ఇటీవలే బీహార్‌లో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసిన ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. అక్కడ సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా, ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, రీపోలింగ్ లేదా రీకౌంటింగ్ అవసరం రాలేదని గుర్తుచేశారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఆయన అభినందించారు. భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక అని, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయం వారి నిబద్ధత, కృషిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల ఉదాసీనతే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు.ప్రపంచమంతా భారత ఎన్నికల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 1995లో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (%×జ=%)లో సభ్యదేశంగా చేరిన భారత్, మూడు దశాబ్దాల తర్వాత దానికి ఛైర్మన్‌గా ఎదగడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ల రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల విషయంలో పాలమూరును మోసం చేసింది మీరే

- మొదటి పేజీ తరువాయి

పదేళ్ల పాలనలో లక్ష ఎకరాలకు కూడా కొత్త ఆయకట్టు నీరు ఇవ్వలేదని అన్నారు మంత్రి ఉత్తమ్. పాలమూరు రంగారెడ్డిలో 45 టీఎంసీలు తగ్గించామన్నది అబద్ధం.. ఇరిగేషన్ ను నాశనం చేసింది మీరు..రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది మీరు.. కృష్ణా జలాల విషయంలో పాలమూరును మోసం చేసింది మీరు.. 2023 ఏప్రిల్ 12 న డీపీఆర్ వెనక్కు పంపారు.. అప్పుడు సీఎం, ఇరిగేషన్ మంత్రి మీరే కదా..? మీరు ఇచ్చిన జీవో ప్రకారమే 45 టీఎంసీలు కృష్ణా నుంచి, 45 టీఎంసీలు గోదావరి నుంచి ఇవ్వాలని కోరాం. 500 టీఎంసీలు ఏపీ వాడుకునేందుకు మీరు రాసివ్వలేదని చెప్పే దమ్ముందా..? అంటూ ప్రశ్నించారు మంత్రి ఉత్తమ్.ఉమ్మడి రాష్ట్రంలో 750 టీఎంసీలు తరలించుకుపోతే.. మీ పాలనలో 1400 టీఎంసీలు తరలించుకోయారు. ఏపీ నీటిని తరలించుకుపోతుంటే ఏం చేశారు..? అందుకు సహకరించింది మీరు కాదా..?

ఇప్పుడు చెప్పండి ఎవరు మోసం చేశారో అంటూ కేసీఆర్ పై విరుచుకుపడ్డారు మంత్రి ఉత్తమ్.

బీఆర్ఎస్ హయాంలో లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు చేసింది సున్నా అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాలమూరు రంగారెడ్డికి 7 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే సమర్థవంతంగా కృష్ణా ట్రిబ్యునల్ లో పోరాడుతున్నామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న దేవాదులను పట్టించుకోలేదని విమర్శించారు. మీరు లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం కూలిపోయింది.. ప్రాణహిత చేవెళ్ల రద్దు చేసి రాష్ట్రానికి అన్యాయం చేశారు. పదేళ్లలో కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, బీమా, ఎస్ ఎల్ బీసీ మొదలైన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు ఆపాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాం..ఇప్పుడు చెప్పండి ఎవరు మోసం చేశారో..? కేసీఆర్ కరెక్టుగా ప్రిపేర్ రండి, లేదంటే ఇలాగే లెక్కలు తెలియకుండా మాట్లాడుతారు. కృష్ణా బేసిన్‌లో కేసీఆర్ చేసింది దగా, మోసం అంటూ ఫైరయ్యారు మంత్రి ఉత్తమ్.

ప్రతి ఒక్కరిని విచారించాలి ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ కీలక నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

విచారించి.. పూర్తి స్థాయి ఛార్జిషీట్ దాఖలు చేయాలని సిట్ నిర్ణయించింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపేందుకు హైదరాబాద్ పోలీస్‌కమిషనర్‌సజ్జనార్ నేతృత్వంలో ప్రభుత్వం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులను నియమించారు. సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులను నియమించారు.సిద్దిపేట సీపీ ఎస్ఎమ్ విజయ్‌కుమార్(ఐపీఎస్), రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా(ఐపీఎస్), మాదాపూర్ డీసీపీ రితిరాజ్(ఐపీఎస్), మహేశ్వరం డీసీపీ కె.నారాయణరెడ్డి(ఐపీఎస్), గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ ఎం. రవీందర్ రెడ్డి, రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు, ఫోన్ ట్యాపింగ్ కేస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ జీహెచ్ శ్రీధర్, హెచ్ఎంఆర్‌ఎల్ డీఎస్పీ నాగేందర్ రావును సభ్యులుగా నియమించారు. ఉన్నతస్థాయిలో ప్రొఫెషనల్ ఇన్వెస్టిగేషన్ చేసి పటిష్టమైన ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆదివారం (డిసెంబర్ 21) పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ కీలక సమావేశం నిర్వహించింది. ఇటీవల ఏర్పాటైన సిట్ అధికారులతో సీపీ సజ్జనార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి స్థాయి ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించాలని నిర్ణయించారు.

చార్జీలు పెంచిన రైల్వే శాఖ... ఎప్పటి నుంచి అమలు అంటే...!

- మొదటి పేజీ తరువాయి

అంతకుమించి ఎక్కువ దూరం ప్రయాణించే వారికి కిలోమీటరుకు 1 పైసా చొప్పున అదనపు చార్జీ పడుతుంది. అదే సమయంలో ఎక్స్ ప్రెస్, మెయిల్, నాన్ ఏసీ రైళ్లలో కిలోమీటరుకు రెండు పైసలు చొప్పున పెరగనుంది. అటు, నాన్ ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి టికెట్ పై అదనంగా రూ.10 పెంచారు.గడచిన దశాబ్దకాలంలో రైల్వే శాఖ తన కార్యకలాపాలను మరింత విస్తృతం చేసిందని, అందుకు అనుగుణంగా మానవ వనరుల శక్తి పెంచుకోవాల్సి ఉందని, ఆదాయం కూడా అవసరమని రైల్వే శాఖ తన ప్రకటనలో పేర్కొంది. 2024-25లో జీతాలు, ఇతర ఖర్చుల రూపేణా రూ.1.15 లక్షల కోట్లు చెల్లించగా, రూ.60 వేల కోట్లతో పెన్షన్లు చెల్లించామని, మొత్తంగా రూ.2.63 లక్షల కోట్ల వ్యయం అయిందని రైల్వే శాఖ వివరించింది. ఆదాయ పెంపు మార్గాల్లో భాగంగా ప్రయాణికులపై చార్జీలు పెంచడంతో పాటు సరకు రవాణాను అధికం చేయడంపైనా దృష్టిసారిస్తున్నామని వివరించింది.

గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు.ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు.గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.

సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు

- మొదటి పేజీ తరువాయి

బీజేపీతో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయపడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్దత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్‌ఎస్‌ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి కార్యకలాపాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివృద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్‌ఎస్‌ఎస్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.

అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- మొదటి పేజీ తరువాయి

డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహం... మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కాలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది. కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసింది.

భూదాన్ భూముల "డి-నోటిఫికేషన్" కోసం కలెక్టర్ ప్రతిపాదనలు.


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

2950971/25

From:
Gowtham Potru, I.A.S.,
Collector & District Magistrate
Medchal - Malkajgiri District

To
The Commissioner &
Inspector General,
Registrations & Stamps Dept.,
Telangana State, Hyderabad.

1094.

Lr.No.:E1/POB/1355/2024, Dated.28.01.2025

Sub:- Lands - De-Notification – Medchal Malkajgiri District – Gandimaisamma-Dundigal Mandal – Gagillapur Village – Bhoodhan Lands in Sy.No.138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 & 165 – Extent Ac.77-19 Gts – Certain NOCs issued and removed from prohibited properties – Proposal submitted to the Government for cancellation of NOCs – To Stop further registrations – Request - Reg.

Ref:- 1) Application received in TM 15 module vide application Nos 2400020459 &2400020458
2) This office Lr.No.even, dated. 28 .01.2025 addressed to the Principal Secretary to Govt., Revenue Dept., Telangana.

&&&&&&

I invite kind attention to the references cited, wherein through the reference 1st cited (2) applications have been received in Dharani Portal in TM-15 module for removal of Sy.No.s 150/RUUU extent Ac.1-05Gts and Sy.No.151/UU extent Ac 0-1150 Gts from prohibited properties list situated at Gagillapur village, Dundigal-Gandimaisamma Mandal. The reports have been received from the Tahsildar, Dundigal Gandimaisamma and RDO, Malkajgiri Division that on verification of SRO, Prohibited properties list, Sy.No.150 and Sy.No.151 is listed under Prohibited property vide GOMs No. 286 dated 09.03.2005 vide LR.No. E1/MDL/D1/1532/2017 dated 24.07.2024 & E5/4730/2013/Quthbullapur/Gagillapur dated 25.09.2013 and on verification of attachments an extent of Ac.0-24 Gts in Sy.No.150 and an extent of Ac.1-07 Gts in Sy.No.151 are recorded as Bhoodhan. Further the RDO, Malkajgiri Division and Tahsildar, Dundigal Gandimaisamma Mandal submitted that on verification of letter of Telangana Bhoodhan Yagna Board addressed to the District Collector, Medchal-Malkajgiri District vide Lr.No TBTB/A/85/2019 dt: 14.03.2022 the land in respect of Sy.No.s 150 (0-24) Sy.No.151 (1-07) are Bhoodhan lands and since the lands applied for removal from prohibited properties are not covered under Bhoodhan lands the same were recommended for removal from the Prohibited properties.

It is submitted that the available records have been verified and it is submitted that the following lands (that were claimed as Bhoodhan Lands) were issued NOC and have been removed from Dharani Portal under TM-15 module.

రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్‌కు ఆదేశాల జారీ లేఖ..


OFFICE OF THE DISTRICT REGISTRAR MEDCHAL-MALKAJGIRI 1640/2025 25 FEB 2025 INWARD

Office of the Commissioner and Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad.

Memo No.G2/1094/2025 Dated:18.02.2025

Sub:-Registration and Stamps Department - De-Notification – Medchal-Malkajgiri District - Gandimaisamma-Dundigal Mandal, Gagillapur Village - Bhoodhan Lands in Sy.No's.138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 & 165 - Extent Ac.77-19 Gts - Certain NOCs issued and removed from prohibited properties Proposal submitted to the Government for cancellation of NOCs - Communicated for necessary action - Reg.

Ref:-Collector and District Magistrate, Medchal-Malkajgiri District Lr.No.E1/POB/1355/2024, Dated: 28.01.2025.

***

Attention of the District Registrar, Medchal-Malkajgiri is invited to the reference cited (Copy enclosed). The District Collector, Medchal-Malkajgiri has forwarded list of Bhoodhan Lands pertaining to Medchal-Malkajgiri District. The same are communicated herewith.

Accordingly, the District Registrar, Medchal-Malkajgiri is instructed to take further action for entering the same in Prohibited Properties list U/s 22-A of Registration Act, 1908 and report compliance by 23-02-2025.

Encl: As above.

Sd/-S.D.Twinkle Joan,
for Commissioner and Inspector General of
Registration and Stamps, Telangana, Hyderabad.

To
The District Registrar, Medchal-Malkajgiri.

Copy to: The Deputy Inspector General, Medchal-Malkajgiri.

//f.b.o//

Superintendent

ఆ భూములు మళ్ళీ..! భూదాన్ జాబితాలోకే..!

దుండిగల్ గాగిల్లాపూర్ భూదాన్ భూమిపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ..

గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో, అక్రమ షెడ్లకు, రెవెన్యూ సహకారానికి ఇదో నిదర్శనం..

డిసెంబర్ 1వ తేదీన ఇలా ఉన్న అక్రమ షెడ్డు..

రెవెన్యూ' మున్సిపల్ నిర్లక్ష్యంతో డిసెంబర్ 21 నాటికి ఇలా పూర్తి చేశారు..

- దాదాపు ఏడాది క్రితమే ఈ అక్రమ "ఎన్‌వోసి" లు, తప్పుడు రిజిస్ట్రేషన్‌లకు చెక్..
- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జారీచేసిన తప్పుడు "ఎన్‌వోసిలు- రిజిస్ట్రేషన్‌లు..!
- 2025 జనవరి 28న కలెక్టర్ "డినోటిఫికేషన్" ప్రతిపాదనలతో లావాదేవీలు రద్దు..
- ఇప్పుడు అదే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి సిఫార్సులతో మళ్ళీ తహశీల్దార్ తప్పులు..
- కలెక్టర్ నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ..! రెవెన్యూ నిర్లక్ష్య వైఖరి..
- భూదాన్ భూమిలో అక్రమ భారీ షెడ్లు..! కబ్జాల నియంత్రణలో రెవెన్యూ విఫలం..!
- అక్రమార్కులకు అండగా ఉంటున్న "రెవెన్యూ అండ్ జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్"..
- బాధ్యత లేని రెవెన్యూ అధికార యంత్రాంగం, సిఫార్సులంటూ చర్యలకు దూరం..
- భూదాన్ భూములు కాపాడేందుకు కలెక్టర్ "డి-నోటిఫికేషన్"..
- రెవెన్యూ అధికారుల చేతివాటానికి భూదాన్ భూమిలో మళ్ళీ పాతకథలే

గాగిల్లాపూర్

భూదాన్ భూమిలో అక్రమ షెడ్లపై..! చర్యలు చేపట్టకుండా దుండిగల్ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వైఖరిని అవలంబిస్తున్నారు.. ఇప్పటికే గతంలో ధరణి లోపాలతో నెలకొన్న పొరపాట్లను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, "రిజిస్ట్రేషన్‌లు అండ్ స్టాంపుల శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌కి" ప్రతిపాదనలు పంపించి..! భూదాన్ భూమిలో కబ్జాలకు కలెక్టర్ చెక్ పెట్టారు.. ఈ విషయం దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి తెలిసినప్పటికీ.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి సిఫార్సులు అంటూ, అక్రమ భారీ షెడ్లకు సహకరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఏ ప్రభుత్వంలో అయితే, భూదాన్ భూముల సమస్యలు ఉత్పన్నం అయ్యాయో..! ఆ పార్టీ ప్రజాప్రతినిధి సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తూ, మళ్ళీ భూదాన్ భూమిలో దుండిగల్ గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారులు మరోసారి పొరపాటుకు తెర లేపుతున్నారు.. అక్రమ షెడ్లకు సహకరించి, సంబంధిత ప్రజాప్రతినిధి మెప్పుపొందడానికి, దుండిగల్ తహశీల్దార్, ఆర్ఐ, కలెక్టర్ ఆదేశాలను సైతం ధిక్కరిస్తున్నారు.. భూదాన్ భూమిలోని ఈ అక్రమ షెడ్లకు, "టిజి-బిపాస్-హెచ్ఎండిఏ" నుండి ఎలాంటి అనుమతులు లేవని తెలిసిన, దుండిగల్ జీహెచ్ఎంసి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా, నిర్లక్ష్యం వహించడం.. పలు అనుమానాలకు తావిస్తోంది.. ఎవరి స్థాయిలో వాళ్ళు ముడుపులు స్వీకరించినట్లు, చర్యలు తీసుకోని అధికారుల తీరు స్పష్టతను ఇస్తుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 21:

-4లో

రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'.. హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి

- శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హోం'
- సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు
- పలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యం

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు.ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రజా జీవితంలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం

హైదరాబాద్ పెన్ పవర్:కేసీఆర్ బయటకు రావడం సంతోషం అని అన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ . కేసీఆర్ ప్రజా జీవితంలోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అధికారానికి దూరమైన నాటి నుంచి ప్రజాజీవితానికి దూరంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లోనే ఉంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆదివారం (డిసెంబర్ 21) హైదరాబాద్ లోని బీఆర్ఎస్ భవన్ కు వచ్చారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతిపక్షం లేకుండా చేయాలని కాంగ్రెస్ ఎప్పుడు చూడలేదన్నారు పీసీసీ చీఫ్. కేసిఆర్ బయటకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు కోరినట్లు చెప్పారు. కేటీఆర్ మీద విచారణ కొనసాగుతోందని అన్నారు. కేసీఆర్ కూతురు కవిత బీఆర్ఎస్ ను వీడి.. సొంత కుంపటి పెట్టుకునే క్రమంలో.. గత కొన్నాళ్లుగా చేస్తున్న వ్యాఖ్యల మీద కేసీఆర్ ఏం మాట్లాడతారో చూడాలన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా చెప్పారు మహేష్ కుమార్ గౌడ్. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి ఏం సాధించారని సోనియా గాంధీకి లేఖ రాశారని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తెలంగాణకు ఎన్ని నిధులు తీసుకొచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొదటి నుంచీ శని..

ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా వ్యతిరేకిస్తుంది

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని విమర్శించారు కేసీఆర్. ఆదివారం (డిసెంబర్ 21) బీఆర్ఎస్ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో బీజేపీపై విమర్శలు గుప్పించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మొదటి నుంచి శని.. ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా వ్యతిరేకిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో చేరడం.. ఆయన మాటలు పట్టుకొని తెలంగాణలో అభివృద్ధి పథకాలను వ్యతిరేకించడమే బీజేపీ పని అయ్యిందంటూ మండిపడ్డారు. తెలంగాణ కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడతామని అన్నారు. తెలంగాణ విషయంలో కేంద్రం అవలంభిస్తున్న విశానాలను ఎండగడతామని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం.. కానీ ఎంత తెలివితక్కువ దద్దమ్మ

-4 లో

ఆ భూములు మళ్ళీ..! భూదాన్ జాబితాలోకే..!

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
భూదాన్ భూమి పరిరక్షణ..
కాగితాలకే పరిమితమా..?

పెన్ పవర్
రెవెన్యూ వ్యవస్థ..!
భూములు కాపాడటానికా..? కట్టబెట్టడానికా..?

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
కూల్చేసిన అక్రమ షెడ్డుకు..!
విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

భూదాన్ భూమిలో, గత జూలై నెలలో కూల్చిన అక్రమ షెడ్డుకు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..

- 3 పేజీ తరువాయి

భూదాన్ భూమిలో అక్రమ షెడ్డు నిర్మాణ దారుడు, కుత్బుల్లాపూర్ సిఫార్సుల ప్రజాప్రతినిధి ఒకటే సామాజిక వర్గం అయినందున, అక్రమ షెడ్లకు ఇలాంటి సిఫార్సులు చేయడం కొత్తేమి కాకపోయినా..! సంబంధిత భూమిపై..! దుండిగల్ గండిమైసమ్మ మండలం తహశీల్దార్‌కి అవగాహన లేకపోవడం బాధాకరం.. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఎలాంటి అవాంతరాలు ఎదురైనా..! ధైర్యంగా ఎదొర్కోవాల్సిన తహశీల్దార్, కబ్జాదారులకు వత్తాసుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, బాధ్యతలు చేపట్టిన వెంటనే 28 పేదల ఇళ్ళను కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు.. ఆతర్వాత కబ్జాలు అంటేనే, చర్యలకు ఆమడ దూరం ఉంటున్నారు.. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడాల దందా..! దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 కబ్జాలు..! గాగిల్లాపూర్ 214 తోపాటు, భూదాన్ భూముల కబ్జాలు..! బహుదూర్‌పల్లి 227లో నోటీసులు ఇచ్చినప్పటికీ, నేటికీ చర్యలు తీసుకోని సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు..! ఈ కబ్జాలకి సహకరించే ఇద్దరు ఆర్ఐలు, నలుగురు "జిపివో"లు, విఆర్ఏలను అదుపులో పెట్టలేక.. అక్రమార్కులతో చేతులు కలిపి, రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు కట్టబెట్టడాన్ని ఏమంటారో జిల్లా కలెక్టర్ తేల్చాలి..

భూదాన్ భూములపై ప్రభుత్వ హెచ్చరిక..

మెడ్చల్ - మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మ-దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని భూదాన్ భూములపై ప్రభుత్వం కీలక హెచ్చరిక చేసింది.. సర్వే 138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161, 165లలో ఉన్న మొత్తం 77- 19 ఎకరాల,ఈ భూముల జాబితాను జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖకు పంపించడంతో, వాటిని రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఎ ప్రకారం మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చి, రిజిస్ట్రేషన్‌లు నిలిపి వేయాలని జిల్లా రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. తీసుకున్న చర్యలపై 23 ఫిబ్రవరి 2025లోపు నివేదిక సమర్పించాలని కూడా ఆదేశించారు. భూదాన్ భూములు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలన్న ఉద్దేశంతో అక్రమ రిజిస్ట్రేషన్లు, లావాదేవీలకు అడ్డుకట్ట వేయడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.

భూదాన్ భూములపై "ఏడాది క్రితమే కలెక్టర్ స్పష్టీకరణ..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గండిమైసమ్మ%-%దుండిగల్ మండలం పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో భూదాన్ భూములుగా నమోదైన పలు సర్వే నెంబర్‌లపై, గతంలో జారీ చేసిన "ఎన్‌వోసి"లను రద్దు చేసి, రిజిస్ట్రేషన్‌లు కూడా నిలిపి వేయాలంటూ, అప్పటి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.. "కమిషనర్ అండ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంపుల శాఖకు" 28 జనవరి 2025 తేదీన నాటి కలెక్టర్ లేఖ రాశారు.. ఈ లేఖలో గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని భూదాన్ భూముల డీనోటిఫికేషన్ అంశాన్ని స్పష్టంగా వివరించారు.. గాగిల్లాపూర్ సర్వే నెంబర్‌లు 138, 139, 140, 141, 142, 143, 144, 145, 146, 147, 148, 150, 151, 155, 161 మరియు 165 లలో మొత్తం 77-19 ఎకరాల భూదాన్ భూములు నమోదై ఉన్నట్లు రెవెన్యూ పరిశీలనలో తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు..

దరఖాస్తులతో బయటపడిన నిజాలు..

ఈ భూదాన్ భూముల్లోనే గతంలో (బహుశా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో) కొన్ని సందర్భాల్లో "ఎన్‌వోసి"లు జారీచేసి, ఆ తర్వాత నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించబడినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.
ధరణి పోర్టల్‌లోని "టిఎం-15" మాడ్యూల్ ద్వారా సర్వే నెంబర్ 150లో 01-05 ఎకరాలు, మరియు 151లో 01-07 ఎకరాలకు, సంబంధించిన భూములను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని దరఖాస్తులు అందినట్లు తెలిపారు.. ఆ దరఖాస్తులపై దుండిగల్-గండిమైసమ్మ తహసీల్దార్, మల్కాజిగిరి ఆర్డీవోలు చేపట్టిన కూలంకష విచారణలో దిమ్మతిరిగే నిజాలు బట్టబయలు అయ్యాయి..
విచారణలో భాగంగా పరిశీలించిన రికార్డుల ప్రకారం, సర్వే నంబర్‌లు :150 మరియు 151 జి.ఓ.ఎం.ఎస్ నెం.286 (09-03-2005) ప్రకారం 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్నట్లు తేలిందని లేఖలో పేర్కొన్నారు...

విద్యుత్ "లైన్ ఇన్‌స్పెక్టర్" సస్పెండ్..

బస్తీబాట పేరుతో విద్యుత్ నిబంధనలు ఉల్లంఘన..

- టిజిఎస్‌పిడిసిఎల్ జీడిమెట్ల డివిజనల్ ఇంజనీర్ పరిధిలో "లైన్‌మెన్" చేతివాటం..
- దొమ్మర పోచంపల్లి సెక్షన్‌లో అక్రమ సర్వీసుల వ్యవహారం బట్టబయలు..
- డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), జీడిమెట్ల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం..
- వి.హరి కృష్ణ రాజు (ఐడి నెం..1078147), ఎల్ఐ/ఓపి/డిపి పల్లి..
- సంబంధిత లైన్‌మెన్ హరికృష్ణ విధుల పట్ల నిర్లక్ష్యం, ఉద్దేశపూర్వక అక్రమాలు..

సస్పెన్షన్ వేటుకు గురైన లైన్‌మెన్ హరికృష్ణ రాజు.. ఫైల్‌ఫోటో..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 21: తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎస్‌పిడిసిఎల్) పరిధిలోని జీడిమెట్ల ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ పరిధిలో, విద్యుత్ శాఖ లైన్‌మెన్ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.. దొమ్మర పోచంపల్లి సెక్షన్ సబ్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న వి.హరికృష్ణ అక్రమాలకు పాల్పడినట్లు తేల్చిన టిజిఎస్‌పిడిసిఎల్
ఉన్నతాధికారులు శనివారం సస్పెండ్ చేశారు.. దొమ్మర పోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని బహుదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్నతాధికారులకు తెలియకుండా నిబంధనలకు విరుద్ధంగా లైన్‌మెన్ హరికృష్ణ సంస్థకు నష్టం వాటిల్లేలా బాధ్యతా రహితంగా వ్యవహరించినట్టు సస్పెన్షన్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.. హరికృష్ణ వినియోగదారులకు లబ్ధిచేకూరేలా 30 మీటర్ల కంటే దూరంగా ఉన్న ఇండ్లకు సర్వీస్ కేబుల్ కనెక్షన్‌లు నిబంధనలు ఉల్లంఘించి ఇవ్వడంపై ఈ చర్యలు తీసుకున్నట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బస్తీబాటలో బయటపడిన లైన్‌మెన్ అక్రమాలు..

వాస్తవానికి విద్యుత్ పోల్ నుండి 30 మీటర్లలోపు దూరం ఉన్న ఇండ్లకు మాత్రమే, ఉచితంగా సర్వీస్ కేబుల్‌ను పోల్‌పైన కనెక్షన్ ఇస్తారు.. కానీ 30 మీటర్ల పైచిలుకు ఉన్న ఇండ్లకు వేసే సర్వీస్ కేబుల్ ఖర్చులను, ఇంటి యజమానులు భరించాల్సి ఉంటుంది. అయితే గ్రీన్ హిల్స్ కాలనీలో విద్యుతోపోల్ నుండి 30 మీటర్ల కంటే అధిక దూరంలో ఉన్న సుమారు 24 ఇండ్లకు, లైన్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరాజు, విద్యుత్ శాఖ సంస్థ తరుపున సర్వీస్ కేబుల్‌ను ఏర్పాటు చేసినట్లు పై అధికారులు గుర్తించారు.. దీంతో ఈ నెల 20వ తేదీన శనివారం గ్రీన్ హిల్స్ కాలనీలో టీజీఎస్పీడీసీఎల్ అధికారులు నిర్వహించిన బస్తీబాటలో మేడ్చల్ జోన్ చీఫ్‌ఎంజినీర్ (సీఈ)కామేశ్ అక్రమాలను గుర్తించి, పరిశీలించి, చర్యలకు, జీడిమెట్ల డివిజనల్ ఇంజినీర్(డీఈ) శ్రీనివాస్‌కు ఆదేశాలు జారీ చేశారు.. డీఈ విచారణలో లైన్‌మెన్ హరికృష్ణ విధుల్లో బాధ్యతా రహితంగా వ్యవహరించి, నిర్లక్ష్యం వహించినట్టు తేలడంతో, ఆయను ఆదివారం విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొదటి నుంచీ శని..

ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా వ్యతిరేకిస్తుంది

- 3 పేజీ తరువాయి

ప్రభుత్వం వచ్చినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక పాలమూరు ఎత్తిపోతల పథకంలో ఒక్క తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదు.. అంటూ ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు బీఆర్ఎస్ బాస్ కేసీఆర్.

బిగ్ బాస్ సీజన్-9 విన్నర్ కల్యాణ్ పడాల... ప్రైజ్ మనీతో పాటు కారు కూడా సొంతం

- బిగ్‌బాస్ తెలుగు 9 టైటిల్ గెలుచుకున్న కల్యాణ్ పడాల
- రన్నరప్‌గా నిలిచిన తనూజ
- రూ. 15 లక్షలు తీసుకుని పోటీ నుంచి తప్పుకున్న డెమోన్ పవన్
- ఫైనల్‌లో ఐదో స్థానంలో సంజన, నాలుగో స్థానంలో ఇమ్మాన్యుయేల్
- విజేతకు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ, ట్రోఫీ అందజేత

హైదరాబాద్ పెన్ పవర్: తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 9 ముగిసింది. ఎన్నో నాటకీయ పరిణామాలు, ఉత్కంఠభరిత క్షణాల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలేలో కల్యాణ్ పడాల విజేతగా నిలిచారు. హోస్ట్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ఆయన ట్రోఫీతో పాటు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ అందుకున్నారు. తనూజ రన్నరప్‌గా నిలిచారు. కల్యాణ్ కు విన్నర్ చెక్ తో పాటు బ్రాండ్ న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ కారు, 'రాఫ్' నుంచి రూ.5 లక్షల చెక్ కూడా లభించడం విశేషం. ఫైనల్ రేసులో ఐదుగురు కంటెస్టెంట్లు నిలవగా, ఆదివారం జరిగిన ఫినాలేలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తొలుత నటి సంజన గల్రానీ ఐదో స్థానంతో ఎలిమినేట్ అయ్యారు. టాప్-3లో ఉంటానని భావించిన ఆమె ఈ ఫలితంతో షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత, టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా ఉన్న కమెడియన్ ఇమ్మాన్యుయేల్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఆయన ఎలిమినేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.
ఆ తర్వాత రూ. 15 లక్షల ఆఫర్‌కు డెమోన్ పవన్ అంగీకరించి, పోటీ నుంచి వైదొలిగారు. పవన్ నిష్క్రమణతో విజేత ప్రైజ్‌మనీ రూ. 50 లక్షల నుంచి రూ. 35 లక్షలకు తగ్గింది. చివరికి కల్యాణ్ పడాల అత్యధిక ఓట్లు సాధించి టైటిల్ గెలుచుకోగా, తనూజ రన్నరప్‌గా నిలిచారు. స్టార్ మా, జియో హాట్‌స్టార్‌లో ప్రసారమైన ఈ ఫినాలే ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠలో ముంచెత్తింది.

అక్రమ కట్టడాల ప్రోత్సాహంలో..!

రెవెన్యూ అధికారుల ఉత్సాహం..!

కాలం చెల్లిన పేదల పట్టాల మాటున దందాలో దుండిగల్ రెవెన్యూ సహకారం..?

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో సర్వే నెం.576 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు..
- అక్టోబర్ 11న ఆర్ఐ కూల్చేసిన అక్రమ నిర్మాణాల వ్యవహారంతో మొదలు..
- కూల్చిన అక్రమ నిర్మాణ దారులతో ఓ విఆర్ఏతో సెటిల్మెంట్లు..?
- గతంలో షరీఫ్ అనే అక్రమ నిర్మాణంతో, ప్రారంభించిన సెటిల్మెంట్లు..?
- కూల్చిన అక్రమ నిర్మాణాలలో ఒకటైన "నాగరాజు" అక్రమ నిర్మాణం..
- కొత్తగా పిల్లర్లతో నిర్మిస్తున్న "జగన్నాథ్ రెడ్డి" అక్రమ నిర్మాణానికి రెవెన్యూ సహకారం..
- పిల్లర్ల గుంతలు తవ్వకాల నుండి ఆర్ఐ, జిపివో, విఆర్ఏల సహకారం..
- ప్రస్తుతం ఆదివారం స్లాబ్ నిర్మాణం చేపట్టినా చర్యలు శూన్యం..

కాలం చెల్లిన 2007 నాటి పేదల ప్రభుత్వ పట్టాలతో కొందరు ముఠాగా ఏర్పడి, ఖాళీ స్థలాలను, లేఅవుట్ ప్లాట్లుగా, నిబంధనలకు విరుద్ధంగా, కొనుగోలు చేయడం.!అక్రమంగా నిర్మాణాలు చేపట్టి 60 గజాల్లో నిర్మించిన ఇండ్లను సుమారు రూ.30-35 లక్షలకు విక్రయించే బ్యాచ్ తయారైందని స్థానికుల ఆరోపిస్తున్నారు.. ముఖ్యంగా "నాగరాజు" మరియు జగన్నాథ్ రెడ్డి నుంచి, అధికారులకు ఏమేరకు ముడుపులు ముట్టాయో..? లేక పనికిమాలిన కొందరు సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారో తెలియదు కానీ..! తహశీల్దార్ మొదలుకుని ఆర్ఐ, జిపివో, విఆర్ఏల సహకారం ఉన్నట్టు, స్పష్టమవుతుంది.. అక్రమ నిర్మాణంలో నిరంతరాయంగా పనులు కొనసాగటం..! జిపివో ప్రకాష్, విఆర్ఏలు జితేందర్, సల్మాన్, పదేపదే అక్రమ కట్టాడాల వద్దకు వెళ్ళి చర్యలు తీసుకోకుండా వెనుదిరగటం పలు అనుమానాలకు తావిస్తోంది.. బహుశా బేరం కుదుర్చుకుని వెనుదిరిగారా అనే అనుమానాలు, మరోవైపు అంచెలంచెలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరాటంకంగా అక్రమ నిర్మాణం కొనసాగటం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 21:

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నాగరాజు అక్రమ కట్టడం..

జగన్నాథ్ రెడ్డి అక్రమ నిర్మాణం.. గుంతలు తవ్విన..మొదటి దశలో.. ఇలా..

ఇందిరమ్మ కాలనీలో జగన్నాథ్ రెడ్డి బేస్మెంట్, పిల్లర్లు నిలబెట్టిన.. సెకండ్ ధశ..

జగన్నాథ్ రెడ్డి, అక్రమ కట్టడం.. మూడవ దశలో..ఇలా..

ఆదివారం ఏకంగా స్లాబ్ నిర్మాణం సిద్ధమైంది.. రెవెన్యూ సహకారం..

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో, రెండు అక్రమ కట్టడాలకు రెవెన్యూ అధికారులు, అంతగా సహకరించడంలో ఆంతర్యం..? కాలం చెల్లిన పేదల పట్టాల దందాలో నాగరాజు అక్రమ నిర్మాణం. జగన్నాథ్ "రెడ్డి" పిల్లర్ల అక్రమ నిర్మాణంలో రెవెన్యూ పాత్ర కీలకంగా కనిపిస్తుంది.. నాగరాజు అక్రమ నిర్మాణం మొక్కుబడిగా ప్రహరీగోడను పాక్షికంగా డ్యామేజ్ చేసిన ఆర్ఐ రవికుమార్, దాదాపు నెలా పదిహేను రోజులు గడిచినా శాశ్వత చర్యలు లేకపోవడం అనుమానాలను రేకెత్తిస్తుంది.. మరోవైపు జగన్నాథ్ రెడ్డి పిల్లర్ల నిర్మాణం సామాజికవర్గం పరంగా, అక్రమ కట్టడం నిరాటంకంగా పనులు కొనసాగుతున్నట్టు తెలుస్తుంది.. పనులు నిలిపివేశామని చెప్పిన అధికారుల వివరణతో.. బుధవారం ఉదయం పెన్ పవర్ దినపత్రికలో వార్త కూడ వచ్చింది.. అయినప్పటికీ, అధికారుల సంగతేమో కానీ..! సంబంధిత కబ్జాదారుడు బుధవారం యధేచ్ఛగా పిల్లర్లు అనుకున్న ఎత్తు నిర్మాణం పూర్తిచేయడం విశేషం..



జగన్నాథ్ రెడ్డి స్లాబ్ నిర్మాణం పూర్తి..

కబ్జాల నియంత్రణకు ప్రత్యేకంగా నియమించిన లి"జిపివో" రోజుకు రెండు సార్లు, విధుల్లో భాగంగా అక్రమ నిర్మాణం వద్దకు వెళు న్నప్పటికీ..! చర్యలు మాత్రం శూన్యం.. మరోవైపు స్థానిక ఆర్ఐ కూడా చర్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నారా..?లేక ఒప్పందం కుదిరిందా..? అంటూ విమర్శలు వస్తున్నాయి.. దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు..బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని , నాగరాజు అక్రమ నిర్మాణం, జగన్నాథ్ రెడ్డి పిల్లర్లతో కట్టడానికి స్థానికి విఆర్ఏలు, జిపివో, ఆర్ఐ కీలకంగా సహకరిస్తున్నట్లు తాజా సమాచారం.. ఓ విఆర్ఎపై అడిషనల్ కలెక్టర్ ఆక్షలు విధించినప్పటికీ సంబంధిత విఆర్ఏ, చాటుగా కబ్జాదారులతో ఒప్పందం కుదిర్చే బాధ్యత తీసుకున్నట్లు సమాచారం..? అందుకే చర్యలు తీసుకోకుండా, సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణకు పెను శాపం: కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ పెన్ పవర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణకు ప్రత్యేకించి పాలమూరు జిల్లాకు పెను శాపంగా మారిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలమూరుకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. ఆదివారం (డిసెంబర్ 21) తెలంగాణ భవన్?లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు."సమావేశం ప్రధాన ఎజెండా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ అంశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైనే చర్చ జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ పాలమూరు ద్రోహం చేశాయి. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణకు ప్రత్యేకించి పాలమూరు జిల్లాకు పెనుశాపంగా మారింది. పాలమూరు జిల్లాలో కృష్ణానది 300 కి.మీ మేర ప్రవహిస్తోంది. జిల్లా మొత్తం కృష్ణా బేసిన్?లోనే ఉంది. పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు 174 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. బచావత్ ట్రిబ్యునల్?లో నీటి పంపకాలపై స్పష్టంగా ఉంది. అయినా మహబూబ్ నగర్ కు అన్యాయమే జరిగింది. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగివారే లేరు. పాలమూరు కరువుతో లక్షల మంది ముంబైకి వలస కట్టారు. పాలమూరులో చంద్రబాబు ఎన్నో పునాది రాళ్లు వేశారు. పాలమూరు గోసపై గోరటి వెంకన్నపై పాటలు కూడా రాశారు" అని అన్నారు. గంజి కేంద్రాలు పెట్టే స్థాయికి ఆనాడు పాలమూరు దిగజారిందని.. తెలంగాణ వచ్చాక పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్టుకు 90.81 టీఎంసీ కేటాయించమని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టుకు అసలు 170 టీఎంసీలు రావాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరుకు తొలి ప్రాధ్యాన్యత ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగానే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు కేటాయించి.. 70, 80 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. మేం ఓడిపోయాక పాలమూరులో తట్టెడు మట్టి తీయలేదన్నారు. బీజేపీ మొదటి నుంచి తెలంగాణకు శనిలా మారిందని.. మేం అధికారంలో ఉన్నన్ని రోజులు తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం కేంద్రంతో కొట్లాడామని

గుర్తు చేశారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని నిలబెట్టుకునేందుకు బీజేపీ ఎంతకైనా దిగజారుతుందని.. చంద్రబాబు ఏం చేప్తే కేంద్రం అది వింటుందని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కేంద్ర నుంచి వెనక్కి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఆనాడు వద్దు కొనకపోతే కేంద్రాన్ని వణికించామన్నారు.

ఇండియా టూర్‌లో మెస్సీ సంపాదన ఎంత..? ఆర్గనైజర్ చెప్పిన షాకింగ్ నిజాలు !

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచ ఫుట్ బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఇండియా టూర్ కొంత తీపి, కొంత చేదును మిగిల్చింది. మెస్సీ కాస్ట్ లీ టూర్ లలో ఇది ఒకటి అని అభిప్రాయపడుతున్నారు. కోల్ కతా ఈవెంట్లో ఏర్పడిన అసౌకర్యంతో జరిగిన గందరగోళానికి బాధ్యుడిని చేస్తూ ఈవెంట్ మేనేజర్ శతద్రు దత్తాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సిట్ విచారణలో ఆయన వెల్లడించిన నిజాలను తెలుసుకుంటే మెస్సీ టూర్ ఎంత కాస్టో చెప్పవచ్చు.డిసెంబర్ 13న కోల్ కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈవెంట్ లో.. మెస్సీని తాకడం, హగ్ ఇవ్వడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు వెల్లడించాడు.

ముఖ్యంగా వెస్ట్ బెంగాల్ స్పోర్ట్స్ మంత్రి ఆరూప్ బిస్వాస్.. మెస్సీని వదలకుండా వెంటనే ఉంటూ.. అతని కుటుంబ సభ్యులను మెస్సీకి ఇంట్రడ్యూస్ చేయడం.. ఈ విషయంలో మెస్సీ ఫీల్ అయినట్లు చెప్పాడు. ఈవెంట్ పూర్తయ్యేవరకు బిస్వాస్ మెస్సీ నడుము చుట్టూ చేయి వేస్తూ వ్యవహరించిన తీరుపై మెస్సీ ఆగ్రహించినట్లు తెలిపారు. మొదట కేవలం 150 పాసులనే ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ.. ఇన్ ఫ్లుయెన్షల్ పర్సన్స్ రాకతో టికెట్స్ ట్రిపుల్ చేసినట్లు విచారణలో దత్తా తెలిపారు.

మెస్సీ ఎంత తీసుకున్నాడు:

మెస్సీ ఇండియా విజిట్ ఖరీదైనదని చెప్పడానికి సిట్ ఎదుట శతద్రు దత్తా చెప్పిన వివరాలు సాక్ష్యమని చెప్పవచ్చు. ఈ టూర్ లో మెస్సీకి మొత్తం 89 కోట్ల రూపాయలు చెల్లించినట్లు శతద్రు దత్తా తెలిపారు. మొత్తం 100 కోట్లు అయితే 11 కోట్లు ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించినట్లు విచారణలో తెలిపారు.

మొత్తం ఈ వంద కోట్లలో 30 శాతం స్పాన్సర్స్ నుంచి, మరో 30 శాతం టికెట్ సేల్స్ ద్వారా సేకరించినట్లు తెలిపారు. అయితే దత్తా అకౌంట్లో మరో 20 కోట్ల రూపాయలు ఉన్నట్లు సిట్ (%ూ×ు%) అధికారులు గుర్తించారు. కోల్ కతా, హైదరాబాద్ లో మెస్సీ ఈవెంట్ కు టికెట్స్ అమ్మడం ద్వారా, అదే విధంగా స్పాన్సర్స్ ద్వారా వచ్చిన డబ్బేనని విచారణలో వెల్లడించారు.

డిసెంబర్ 13న జరిగిన ఈవెంట్ లో మెస్సీని చూసేందుకు ఎంత కాస్ట్ అయినా పర్లేదు అని టికెట్స్ కొన్నారు అభిమానులు. కానీ మెస్సీ చుట్టూ ఇన్ ఫ్లూయెన్స్ చేయగల వాళ్లు ఎక్కువగా ఉండటంతో.. మెస్సీ ఆట ఆడకుండా వెనుదిరిగాడు. ఇంత ఖర్చు చేసి వస్తే మెస్సీని కనీసం చూసే చాన్స్ లేదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

జ్యోతిష్యం: నవగ్రహాల శక్తి చాలా ఎక్కువ.. శాంతి చేయకపోతే నష్టం.. ఏ గ్రహం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుంది..!

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నవగ్రహాలున్నాయి. వీటి గమనం.. ఏరాశిలో సంచరిస్తున్నాయి.. శుభ దృష్టితో ఉన్నాయా.. అశుభ దృష్టితో ఉన్నాయా.. జన్మించినప్పుడు ఉన్న నక్షత్రం ఏమిటి.. ఆనక్షత్రంలో అప్పుడు ఏ గ్రహం సంచరిస్తుంది.. ఇలా అనేక విషయాలను గణించి జ్యోతిష్య నిపుణులు లెక్కలేసి శాంతి చేసుకోవాలని చెబుతుంటారు. నవగ్రహాల్లో ఏ గ్రహానికి శాంతి చేస్తే ఎలాంటిఫలితాలు కలుగుతాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!

హైదరాబాద్ పెన్ పవర్: గ్రహాల అనుకూలత తగ్గిన పరిస్థితుల్లో శాంతి చేయించాలి. ఆర్థిక, మానసిక, శారీరక ఇబ్బందులు తలెత్తితే.. గ్రహదోషమని భావించాలి. అయితే ఏ గ్రహం వల్ల అశాంతి కలిగిందనే విషయాన్ని జ్యోతిష్యులను సంప్రదించి వారి సూచనల మేరకు, ఆ గ్రహానికి శాంతి చేయించుకోవడమే గ్రహశాంతి అంటారు.



సూర్యుడు: నవగ్రహాల్లో అగ్రజుడు సూర్యుడు బుద్ధిని వికసింపజేస్తాడు. మనస్సును స్థిరపరుస్తాడు. ధైర్యాన్ని ప్రసాదిస్తాడు.

కుజుడు: ఇక కుజుడికి మనస్తాపం కలిగించే లక్షణాలున్నాయి. కుజుడిని ప్రార్థిస్తే మనస్తాపానికి గల కారకాలను దూరం చేస్తాడు. ప్రశాంతతను ఇస్తాడు.

రాహువు: నవగ్రహాల్లో మూడోవాడైన రాహువు.. కంటి బలాన్ని తగ్గిస్తాడు. శరీరంలోని మాంసంలో దోషాన్ని ఏర్పరుస్తాడు. ఈయన్ని పూజిస్తే కంటికి బలాన్ని కలుగజేస్తాడు. శరీర మాంసంలోని దోషాలను నివృత్తి చేస్తాడు.

గురుడు: ఈయనను బృహస్పతి అంటారు. గురువును ఆరాధిస్తే... వృత్తి, ఉద్యోగాల్లో నైపుణ్యతను ప్రసాదిస్తాడు. మెదడును చురుకుగా ఉంచుతాడు.

శనిగ్రహం : అన్నిగ్రహాల కంటే శని గ్రహం చాలా . శని ఉత్తముడు. ఆయన జీవితంలో మనకు ఎన్నో పాఠాలను నేర్పుతాడు. ఆయన్ని పూజిస్తే.. ఇలా చేయొద్దు.. ఇలా చేయమని జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. సరైన మార్గాన్ని అనుసరించమంటాడు. ఆ మార్గాన్ని చూపెడతాడు.

బుధుడు: బుద్ధిని కలుగజేస్తాడు బుధుడు. మనం చేస్తున్న ఉద్యోగంలో కొత్త మెలకువలను నేర్పించగలే సమర్థుడు. ఇతనిని పూజిస్తే మాట్లాడటంలో నైపుణ్యాన్ని, వ్యాపారంలో అభివృద్ధిని చేకూరుస్తాడు. ధనార్జనకు శక్తిమంతుడు.

కేతువు: ఈయనను పూజిస్తే.. తీర్థయాత్రలకు వెళ్తారు. లౌకిక ప్రపంచానికి కొద్ది దూరంగా ఉందామని.. దేవతా పూజలో నిమగ్నం చేసే ఆలోచనలను ఇస్తాడు.

శుక్రుడు: శుక్రాచార్యుడు. సంపదను..ఐశ్వర్యాన్ని కలుగజేస్తాడు. ఈయన్ని పూజిస్తే దాంపత్య జీవితంలో అన్యోన్యతను పెంచుతాడు. సంతానాన్ని ఇవ్వగలుగుతాడు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఉండవు.

పిల్లల చేత గుడ్లు ఏ వయసు నుంచి తినిపించాలి

హైదరాబాద్ పెన్ పవర్: గుడ్డు మంచి పోషకాహారం. ఎన్నో పోషకాలతో నిండి ఉన్న ఈ గుడ్డుని పిల్లలకి పెట్టడం మంచిదే. కానీ, ఎప్పట్నుంచీ ఏ వయసున్న వారి నుంచి పిల్లలకి గుడ్డు పెట్టాలనే సందేహం ప్రతీ ఒక్క తల్లికి వచ్చే ఉంటుంది. ఇంట్లో పెద్దవారు ఉంటే వారికి తోచిన సలహా వారు ఇస్తారు. అయితే, అసలు నిజాలు ఏంటో డాక్టర్‌ని అడిగి తెలుసుకుని ఆ తర్వాత గుడ్డు తినిపిస్తే మంచిది. దీని గురించి డాక్టర్ గౌతమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో పిల్లలకి గుడ్డు తినిపించే విషయంలో పేరెంట్స్ చేసే మిస్టేక్స్ గురించి చెబుతున్నారు. ఆ మిస్టేక్స్ ఏంటో ముందుగా తెలుసుకోండి. చాలా మంది పేరెంట్స్ చేసే తప్పు ఏంటంటే గుడ్డు మంచిదే అయినప్పటికీ పిల్లలకి ఎప్పుడు తినిపించాలో తెలియక పెద్దగా అయ్యాక తినిపిస్తుంటారు. కానీ, ఎదిగే పిల్లలకి ముందునుంచే తినిపించాలి. 6 నెలల తర్వాత నుంచే ఎగ్ ఎల్లో తినిపించాలి. 8 నెలల తర్వాత నుంచి ఎగ్ వైట్ తినిపించొచ్చు అని డాక్టర్ చెబుతున్నారు. కొంతమంది అపోహ ఏంటంటే ఎగ్ ఎల్లో బ్యాడ్ ఫ్యాట్ అని పిల్లలకి తినిపించరు. కానీ, ఎగ్ ఎల్లో బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి చాలా అవసరం. ఇది పిల్లలకి తినిపించడం అతి ముఖ్యం. పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో ఎగ్

చాలా ముఖ్యం. ఎగ్ ఎల్లోలో గుడ్ ఫ్యాట్ ఉంటుంది. కోలీన్ ఉంటుంది. ఇది పిల్లల్లో మెమరీ పవర్ డెవలప్ అవ్వడానికి చాలా అవసరం. కాబట్టి, ఎగ్ ఎల్లో ఇవ్వాల్సిందే. కొంతమంది పేరెంట్స్ పిల్లలకి ఎగ్ మంచిదని ఉడికించి మాత్రమే తినాలని, వారు చెప్పినట్టుగానే తినాలని అంటారు. కానీ, అలా చేయొద్దు. ఎప్పుడైనా సరే పిల్లలు గుడ్డుని ఎలా తినాలని ఇష్టపడతారో అలానే ఇవ్వండి. ఉడికించి తినాలనుకుంటే అలానే ఇవ్వండి. బుర్జీ, ఆమ్లెట్, ఎగ్ దోశ వేసి ఇలా వారికి నచ్చే విధంగా చేసి తినిపించొచ్చు. కొంతమందికి కొన్ని అపోహలు ఉంటాయి. పౌల్ట్రీ ఎగ్స్ మంచివని, కంట్రీ ఎగ్స్ మంచివని ఎవరికి వారికి బిన్నాభిప్రాయాలు ఉంటాయి. వీటిలో ఏది మంచిదైనా సరే ఎక్కువగా ఉడికించి తినిపించడం మంచిది. ఏ ఎగ్ అయినా అదే పోషకాలు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. కొంతమంది పిల్లలకి ఎగ్స్ పడవు. అలాంటప్పుడు వారికి గుడ్లు తినిపించినప్పుడు కొన్ని సమస్యలొస్తాయి. వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. రాషెస్, దురదలు, వాంతులు వంటివి ఉంటే వెంటనే పిల్లల డాక్టర్‌ని కలవడం మంచిది. లేదంటే చాలా సమస్యలొస్తాయి.

హైదరాబాద్ కొంపల్లిలో భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి...ప్రేమ, పేరుతో అమ్మాయిలకు వల వేసి సరఫరా..

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లో భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. ప్రేమ, సహజీవనం పేరుతో అమ్మాయిలకు వల వేసి డ్రగ్స్ దండలోకి దింపుతున్న వ్యక్తిని పట్టుకున్నారు నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. పక్కా సమాచారంతో ఆకస్మిక దాడులు నిర్వహించిన అధికారులు ఆదివారం (డిసెంబర్ 21) నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ప్రేమ, సహజీవనం పేరుతో అమ్మాయిలను వలలో వేసుకొని.. వారినే ఏజెంట్లుగా నియమించి డ్రగ్స్ దందా చేస్తున్నాడు నిందితుడు.కొంపల్లిలో నర్స్ గా పనిచేస్తున్న యువతని ట్రాప్ చేసిన నిందితుడు ఆమె ఇంట్లోనే మత్తుప్రదార్థాలు ఉంచి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు.డ్రగ్స్ అమ్మకాలకు కోడ్ భాష ఉపయోగిస్తున్నట్లు గుర్తించామని.. నిందితుడు స్టూడెంట్ వీసా పై ఇండియాకు వచ్చినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. డ్రగ్స్ దందా కోసం హైదరాబాద్,బెంగళూరు, గోవాలో ఐదు ఇళ్ళను అద్దెకు తీసుకున్నట్టు గుర్తించారు పోలీసులు.నిందితుడు నాలుగేళ్లుగా పోలీసుల కంట పడకుండా డ్రగ్స్ విక్రయం చేస్తున్నాడని.. ఉచితంగా డ్రగ్స్ ఇస్తూ ప్రేమ, సహాజీవనం పేరుతో యువతులకు వల వేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరూ ఏసీపీ విష్ణుమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లోని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ లో ఏసీపీ విష్ణుమూర్తి సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. అందరూ విష్ణుమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఆదివారం (డిసెంబర్ 21) జరిగిన సంతాప సభలో విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మంత్రి వివేక్. గతకొన్ని రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన ఏసీపీ విష్ణుమూర్తి సంతాప సభను లతారాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, దళితులు, బుద్ధిస్టులు మొదలైనవారు హాజరయ్యారు. ఏసీపీ విష్ణుమూర్తి దళిత జాతి ప్రయోజనాల గురించి మాట్లాడేవాడని అన్నారు మంత్రి వేక్. ..రాష్ట్రంలో అట్రాసిటీ కేసు ఎక్కడ నమోదైనా.. తమతో మాట్లాడేవాడని తెలిపాడరు. ఎప్పుడూ భయపడే వారు కాదుధైర్యంగా ముందుకెళ్లేవాడని మంత్రి చెప్పారు.

జొన్న రొట్టెలు అస్సలు తినకూడదు!

హైదరాబాద్ పెన్ పవర్: జొన్న రొట్టె ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తుంటారు. ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నప్పటికీ, జీర్ణ సమస్యలు, మధుమేహం, గుండెల్లో మంట, మలబద్ధకం లేదా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు దీనిని తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది వారి ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేసే అవకాశం ఉంది. ఈ రోజుల్లో జొన్న రొట్టె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చాలా మంది నమ్ముతారు. గోధుమ రొట్టె కంటే దీన్నే ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా చలికాలంలో దీనిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని చెబుతుంటారు. జొన్న రొట్టెలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది అనేక వ్యాధులు దరికి చేరకుండా చేస్తాయని భావిస్తారు. అయితే, కొంతమంది మాత్రం జొన్న రొట్టెను పూర్తిగా నివారించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలతో బాధపడేవారు, అంటే కడుపునొప్పి, అసిడిటీ, గ్యాస్, పేగు సిండ్రోమ్ వంటివి ఉన్నవారు దీనిని తినడం వల్ల వారి సమస్యలు తీవ్రతరం కావచ్చు. మధుమేహంతో బాధపడేవారు కూడా జొన్న రొట్టెను మితంగా తీసుకోవాలి. ఇందులో అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తినడం మంచిది. అదేవిధంగా, గుండెల్లో మంట, మలబద్ధకం సమస్యలు ఉన్నవారు, బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు కూడా జొన్న రొట్టెను తమ ఆహారంలో చేర్చుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం అయినప్పటికీ, కొన్ని పరిస్థితులలో ఇది హానికరం కావచ్చని అంటున్నారు. అలాగే ఏ ఆహారమైనా శరీరానికి మితంగా తింటే ఏ అనారోగ్య సమస్యలు తలెత్తవని.. అధికంగా తీసుకోవడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయని.. అందుకే తినే ఫుడ్ ఏదైనా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ డైట్‌లోకి ఏదైనా ఆహారాన్ని జత చేస్తే కచ్చితంగా వైద్యున్ని ముందుగా సంప్రదించాలన్నారు.

రేవంత్ చెప్పిన కర్ణాటక తరహా చట్టం ఏమిటి?

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కావటం... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత విద్వేషాన్ని ప్రదర్శించే వారి మీదా.. ద్వేషాల్ని రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలను ఉద్దేశించేందుకు వీలుగా కర్ణాటక తరహాలోనే తాము చట్టాన్ని తీసుకొస్తామని ప్రకటించటం తెలిసిందే. ఇంతకూ కర్ణాటకలో ఉన్న చట్టం ఏమిటి? దీని మీద ఉన్న పాజిటివ్.. నెగిటివ్ వాదనలు ఏమిటి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. 2025 మేలో మంగళూరులో జరిగిన ఒక రివెంజ్ హత్య పెను సంచలనంగా మారింది. ఇటీవల కాలంలో పలు మతపరమైన ఘర్షణలు కర్ణాటకలోచోటు చేసుకుంటున్న నేపథ్యంలో అలాంటి వాటికి చెక్ చెప్పేందుకు వీలుగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కీలక చట్టాన్ని తెచ్చేందుకు వీలుగా రాష్ట్ర విధాన సభ (అసెంబ్లీ)లో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. "%ఉష్ట్రవ ఖుతీఅఫ్ఘుఖ ఝవ రాజూవవఎష్ట్ర ఖఅస ఝవ జతీఱఎవం (గ్రాతీవజవత్ఱశీఅ) దీఱశ్రీశ్రీ%, 2025" గా దీన్ని పేర్కొన్నారు. దీన్ని తెలుగులో చెప్పాలంటే.. కర్ణాటక రాష్ట్ర ద్వేషపూరిత ప్రసంగం మరియు ద్వేషపూరిత నేరాల నివారణ బిల్లు, 2025గా చెప్పాలి. ఈ బిల్లుకు ఒక ప్రత్యేకత ఉంది.

భారతదేశంలో ద్వేషపూరిత ప్రసంగానికి వ్యతిరేకంగా ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా కర్ణాటక నిలిచింది. అయితే. ఇది పూర్తిస్థాయి చట్టంగా మారలేదు. 2025 మే 17న దీన్ని అక్కడి విధానసభలో బిల్లును కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అదే రోజు ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం దీన్ని విధాన పరిషత్ (మన దగ్గర శాసన మండలి)కి పంపారు. 2025 మే 22న అక్కడి మండలిలో బిల్లును ప్రవేశ పెట్టారు. అయితే ఆ రాష్ట్ర ప్రతిపక్ష బీజేపీ.. జేడీఎస్ సభ్యులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లుపై ఉన్న అభ్యంతరాలు.. నిరసనల నేపథ్యంలో దీనిపై చర్చ జరగలేదు. దీంతో మండలిలో బిల్లు ఆమోదం పొందలేదు. మండలిలో ఆమోదం పొందిన తర్వాత గవర్నర్ రాజముద్ర వేయాల్సి ఉంటుంది. అప్పుడే ఇది పూర్తిస్థాయి చట్టంగా అమల్లోకి వస్తుంది.

ప్రస్తుతం ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించి కేసులు నమోదు చేయటానికి భారతీయ న్యాయ సంహితలో సెక్షన్లు ఉన్నాయి. సెక్షన్ 295ఎ ఈ కోవలోకే వస్తుంది. దీని కింద పలు కేసులు నమోదు అవుతున్న విషయం తెలిసిందే. ఇక.. కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు తీసుకొచ్చిన ఈ బిల్లులో పేర్కొన్న అంశాల్ని చూస్తే..

– ఈ బిల్లు మతం, కులం, భాష, లింగం, లైంగిక ధోరణి, పుట్టిన ప్రదేశం, వైకల్యం లేదా తెగ ఆధారంగా వ్యక్తులు లేదా సమూహాలపై హాని, అసమ్మతి లేదా ద్వేషాన్ని కలిగించే ఉద్దేశ్యంతో కూడిన ఏదైనా బహిరంగ వ్యక్తీకరణను ద్వేషపూరిత ప్రసంగంగా పరిగణిస్తుంది.– అది మాటల్లో ఉన్నా.. రాత రూపంలో ఉన్నా పరిగణలోకి తీసుకుంటారు. ఈ చట్టం కింద నమోదయ్యే నేరాలకు బెయిలబుల్. నాన్ బెయిలబుల్ నేరాలుగా పరిగణిస్తారు. వీటిని జ్యుడిసియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ విచారిస్తారు.– ఈ బిల్లు సంస్థలను కూడా బాధ్యులుగా చేస్తుంది, సంస్థలోని ఆఫీస్ బేరర్లు నేరం గురించి తమకు తెలియదన్నా.. తగిన జాగ్రత్తలు తీసుకున్నారని నిరూపించుకోని పక్షంలో వారు కూడా దోషులుగా పరిగణించే వీలుంది. ఈ కొత్త చట్టం భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 295ఎకు అదనంగా వర్తిస్తుంది. ఇప్పటికే ఉన్న చట్టాలకు లోబడి పని చేస్తుంది.– ఇందులో పేర్కొన్న తరహాలో మొదటిసారి నేరానికి పాల్పడితే ఒక ఏడాది గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలుశిక్ష. రూ.50వేలు జరిమానా విధిస్తారు. అదే పనిగా మళ్లీ నేరానికి పాల్పడితే గరిష్ఠంగా పదేళ్లు జైలు, రూ.లక్ష వరకు జరిమానా విధిస్తారు.

ఈ బిల్లుకు మద్దతుగా ఉన్న వాదనలు చూస్తే..

బిల్లు సమాజంలో పెరుగుతున్న మత, కుల విద్వేషాలను, విభేదాలను అరికట్టి సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడానికి వీలవుతుంది.

హేట్ స్పీచ్ కు ప్రత్యేకంగా నిర్వచించేందుకు.. పరిష్కరించేందుకు స్పష్టమైన చట్టం లేని నేపథ్యంలో ఇది సాయం చేస్తుంది.

ద్వేషపూరిత ప్రసంగాన్ని సహించకూడదని, ఇలాంటి అంశాలపై క్రియాశీలకంగా వ్యవహరించాలని సుప్రీం కోర్ట్ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ బిల్లుకు స్ఫూర్తిగా పేర్కొంటారు. దీంతో బాధితులకు తగిన పరిహారం అందించేందుకు వీలు కలుగుతుంది.

దీనికి వ్యతిరేకంగా వాదనలు ఏమంటే..

ఈ చట్టం పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛకు విరుద్ధం. ఈ బిల్లులో పేర్కొన్న "హాని", "అసమ్మతి"లాంటి వంటి పదాలకు స్పష్టమైన నిర్వచనాలు లేవు. దీంతో అధికారంలో ఉన్న పార్టీలచే రాజకీయ ప్రత్యర్థులను, విమర్శకులను అణచివేయడానికి దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.

ఈ బిల్లు పోలీసులకు వారెంట్ లేకుండా అరెస్టు చేసేందుకు, బెయిల్ మంజూరు కాని నేరాలుగా పేర్కొనటం సరికాదు. దీంతో విచారణ ప్రక్రియ సైతం శిక్షగా మారే ప్రమాదం ఉంది.

ఈ బిల్లు చట్టంగా మారితే ప్రజాస్వామ్యానికి అవసరమైన విమర్శనాత్మక విశ్లేషణ, ప్రభుత్వ విమర్శపై "గ్యాగ్" (gag) లాగా పని చేసి, స్వేచ్ఛగా మాట్లాడే వాతావరణాన్ని దెబ్బతీస్తుంది.

ఈ బిల్లులోని కొన్ని అంశాలు, సుప్రీం కోర్టు రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ కొట్టివేసిన ఐటీ చట్టంలోని సెక్షన్ 66ఎతో సారూప్యత కలిగి ఉంది.

రాజకీయ ప్రత్యర్థులను.. ఉద్యమకారులను.. జర్నలిస్టులను.. విమర్శకులను లక్ష్యంగా చేసుకోవటానికి విస్తృత అధికారాలను ఇస్తాయి.

ఇండియాలో కుటుంబానికి ఎమర్జెన్సీ.. ఈ ఎన్నారై కష్టాలు పగోడికి రావద్దు



హైదరాబాద్ పెన్ పవర్: కుటుంబంలో అనుకోని ఆరోగ్య సమస్య వస్తే ఆ క్షణాలు ఎంతో విలువైనవి. ఎక్కడ ఏమాత్రం లేట్ అయినా ప్రాణాలకే ప్రమాదం. అయితే అమెరికాలో బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత చెత్తగా ఉంటుంది? ఇండియతో పోలిస్తే ఎంత అధమంగా ఉంటుందో తెలిపే ఒక ఘటన ప్రవాస భారతీయులకు కనువిప్పు కలిగిస్తోంది.ఇటీవల తన కుటుంబానికి ఎమర్జెన్సీ వచ్చిన పరిస్థితుల్లో ఒక ఎన్ఆర్ఐకి అమెరికా డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థతో రెండు గంటల పోరాటం సాగింది. ఈ సంఘటన అత్యవసర సమయాల్లో మనం ఎంతవరకూ సిద్ధంగా ఉన్నామన్న దానికి ఒక హెచ్చరికగా నిలుస్తోంది.

ఒక్క ఫోన్ కాల్ తో మారిన ఉదయం..

అమెరికాలోని చికాగోలో నివసిస్తున్న ఓ ఎన్ఆర్ఐ ఈ అనుభవాన్ని రెడిట్ లో పంచుకున్నారు. ఉదయం లేచిన వెంటనే తల్లిదండ్రుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తండ్రికి అత్యవసర వైద్యపరీక్షలు అవసరమని ఆస్పత్రి ముందుగా డబ్బులు చెల్లించాలని చెప్పిందని తెలిపారు.

ప్రాణాపాయం కాదు.. కానీ ఆలస్యం కూడా కుదరదు..

ఈ పరిస్థితి ప్రాణాపాయంగా కాకపోయినా.. రోజులు వేచి ఉండే పరిస్థితి మాత్రం లేదని ఆయన చెప్పారు. సాధారణంగా భారత్ కు డబ్బులు పంపే బ్యాంకింగ్ యాప్ ను తెరిచి ట్రాణ్ ఫర్ చేయడానికి ప్రయత్నించారు. అయితే ఆ యాప్ లో డబ్బులు చేరడానికి మూడు నుంచి ఐదు పనిరోజుల సమయం పడుతుందని చూపించింది. అత్యవసర పరిస్థితిలో ఇది పూర్తిగా పనికిరాని ఆప్షన్. వెంటనే ఇతర మనీ ట్రాన్స్ ఫర్ యాప్ లను ప్రయత్నించాడు. కొన్ని యాప్ లు అయితే మళ్లీ ఖాతా వెరిఫికేషన్ కోరాయి. అది పూర్తవ్వడానికి రోజులు పడుతుందని చెప్పారు. ఇంకొక యాప్ కార్డును ఎలాంటి కారణం లేకుండా తిరస్కరించింది. మరికొన్ని యాప్ లు వరుసగా ఫెయిల్ అయ్యాయి. ఈలోపు భారత్ నుంచి ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయి. 'డబ్బులు పంపారా?' అన్న ప్రశ్నలు ఒత్తిడిని మరింత పెంచాయి.

రెండు గంటల తర్వాత వచ్చిన ఊరట..

సుమారు రెండు గంటల ప్రయత్నాల తర్వాత చివరకు ట్రాన్స్ ఫర్ సక్సెస్ అయ్యింది. ఆసుపత్రి పరీక్షలను షెడ్యూల్ చేసింది. సమస్య తీరినా.. ఆ రెండుగంటల మానసిక ఒత్తిడి మాత్రం మిగిలిపోయింది. సాధారణంగా నిమిషాల్లో పూర్తవ్వాల్సిన పని.. తీవ్రమైన అనుభవంగా మారిందని ఆయన వాపోయారు.

ఇతర ఎన్ఆర్ఐలకు హెచ్చరిక

ఈ సంఘటన ఇతర ఎన్ఆర్ఐలకు ఒక స్పష్టమైన హెచ్చరిక. అత్యవసర సమయాల్లో డిజిటల్ సిస్టమ్ లు మనల్ని పూర్తిగా ఆదుకోకపోవచ్చు. అందుకే ముందుగానే పలు మనీ ట్రాన్స్ ఫర్ యాప్ లలో యూఎస్ బ్యాంక్ ఖాతా వివరాలు, భారత్ లోని కుటుంబ వివరాలను లింక్ చేసుకొని ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఎప్పుడైనా అవసరం వస్తే.. పానిక్ కాకుండా ఉండాలంటే ముందస్తు సిద్ధతే అసలైన రక్షణ.

జగన్ విషయంలో షర్మిలలో ఈ మార్పు చూశారా.. ఇది వైరల్!

హైదరాబాద్ పెన్ పవర్: గత కొంతకాలంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ సంతానం అయినా వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికల వరకూ ఎంతో ప్రేమాభిమానాలాతో ఉన్న ట్లు కనిపించిన వీరిద్దరూ ఆ తర్వాత ఉప్పు, నిప్పుగా మారి పోయిన పరిస్థితి. అయితే తాజాగా ఓ ఆసక్తికర పరిణాం చోటు చేసుకుంది. ఇప్పుడు ఇది వైరల్ అవుతుంది.అవును... సరస్వతీ పవర్ కంపెనీకి సంబంధించి చట్టపరమైన సమస్య లు, కుటుంబ ఆస్తి తగాదాలు వెరసి గత కొంతకాలంగా జగన్ – షర్మిల మధ్య తీవ్ర విభేదాలు వచ్చినట్లు కనిపించిన సంగతి తెలిసిందే! ఈ క్రమంలో వైసీపీ అభ్యర్థిపై పోటీగా కడపలో పోటీ చేసిన షర్మిల.. జగన్ పైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్యా కనీసం బర్త్ డేలకు శుభాకాంక్షలు చెప్పుకోవడం కూడా కరువైన పరిస్థితి.ఈ క్రమంలో.. ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ లు ఆమెకు శుభాకాంక్షలు చెప్పారు కానీ.. వైఎస్ జగన్ నుంచి మాత్రం స్పందన రాలేదు. అప్పటివరకూ షర్మిల కూడా జగన్ కు శుభాకాంక్షలు చెప్పింది లేదు! రాఖీ రోజూ కలిసింది లేదు!కట్ చేస్తే.. ఈ రోజు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. భారీ భారీ ఫ్లెక్సీలు పెడుతున్నారు. అదంతా ఒకెత్తు అయితే... ఈ సందర్భంగా జగన్ సోదరి షర్మిల కూడా ఆయనకు ఆన్ లైన్ (ఎక్స్) వేదికగా జన్మదిన శు భాకాంక్షలు చెప్పారు.ఇందులో భాగంగా... "వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు అందించండి మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నా" అంటూ షర్మిల తన అన్నకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఇది ఇప్పుడు రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది!

'భార్యను ఖర్చుల లెక్క అడగటం క్రూరత్వం కాదు'



హైదరాబాద్ పెన్ పవర్: తాను ఇచ్చిన డబ్బులకు సంబంధించిన లెక్కను భర్త అడిగితే.. అది క్రూరత్వం కిందకు వస్తుందా? దీనికి సంబంధించి హైదరాబాద్ కు చెందిన భార్యభర్తల వివాదం ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం వరకు చేరింది. ఈ ఇష్యూకు సంబంధించిన కేసుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆసక్తికరంగా మారింది. ఇంతకూ అసలు వివాదం ఏమిటి? దానిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఏమిటి? అన్న వివరాల్లోకి వెళితే..

అమెరికాలో ఐటీ ఉద్యోగం చేస్తున్న భర్త.. ఆయన కుటుంబ సభ్యులపై హైదరాబాద్ లో ఉంటున్న మహిళ 2022లో సరూర్ నగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఐటీ ఉద్యోగులైన వీరిద్దరికి 2016లో పెళ్లైంది. 2019 వరకు అమెరికాలోనే కలిసి ఉన్నారు. అక్కడే వీరికి బాబు పుట్టాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య గొడవ తలెత్తటంతో ఆమె కొడుకును తీసుకొని హైదరాబాద్ లోని పుట్టింటికి వచ్చేసింది.దాంపత్య హక్కుల పునరుద్ధరణ కోరుతూ 2022లో ఆమెను అమెరికాకు తిరిగి రావాలని కోరుతూ భర్త నోటీసు పంపారు. దీనికి ప్రతిగా భార్య.. భర్త అతని కుటుంబ సభ్యులపై వరకట్న వేధింపుల నిరోధక చట్టం కింద సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. తాను భారత్ కు తిరిగి వచ్చిన తర్వాత భర్త తనకు.. తన బిడ్డకు ఆర్థికంగా సాయం చేయటం లేదని.. కుటుంబ అవసరాల కోసం ఎప్పుడు డబ్బులు అడిగినా ప్రతి పైసాకూ లెక్క అడుగుతున్నట్లుగా పేర్కొన్నారు.అదే సమయంలో ఇండియాలో ఉన్న తన తల్లిదండ్రులకు తన భర్త లక్షలాది రూపాయిలు పంపుతారని ఆరోపించారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఆమె భర్తకు వ్యతిరేకంగా లుకౌట్ నోటీసులు జారీ చేయటంతో పాటు.. అతను.. అతని కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో భర్త హైకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురైంది. దీంతో అతను సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఉదంతంపై విచారించిన సుప్రీం.. ఎఫ్ఐఆర్ ను కొట్టేయటంతో పాటు సెక్షన్ 498ఎ కింద ఏయే అంశాల్నిపరిగణలోకి తీసుకోవాలో స్పష్టం చేసింది.తాజా కేసులో భర్తపై మహిళ చేసిన ఆరోపణలు రోజువారీ సంసారంలో జరిగే కీచులాటల్లానే కనిపిస్తున్నాయని.. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్రూరత్వం కింద పరిగణించటానికి వీల్లేదని స్పష్టం చేసింది. అమెరికాలో ఉంటున్న భర్త తన కుటుంబ సభ్యులకు డబ్బులు పంపడాన్ని అపార్థం చేసుకోవటానికి వీల్లేదని సుప్రీం పేర్కొంది. లెక్కలు అడగటం క్రూరత్వ నిర్వచనంలోకి రాదని భర్త తీరును తప్పు పట్టిన భార్యను ఉద్దేశించి పేర్కొన్నారు.తాను గర్భవతిగా ఉన్నప్పుడు తన భర్త సరిగా చూసుకోలేదని.. కాన్పు అయిన తర్వాత లావు తగ్గమని వేధించాడని భార్య ఆరోపిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఒకవేళ అది నిజమే అనుకుంటే అది సదరు వ్యక్తి గుణానని ప్రతిబింబిస్తుందే తప్పించి క్రూరత్వం కిందకు రాదని పేర్కొంది. ఎఫ్ఐఆర లో భార్య చేసిన ఆరోపణలు ఆధారాలు లేని రీతిలో ఉన్నట్లుగా పేర్కొంటూ కేసును కొట్టేసింది.

విదేశీ చదువు.. మనోళ్ల మైండ్ సెట్ మారిందిగా

హైదరాబాద్ పెన్ పవర్: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లటం కొత్త విషయమేం కాదు. దశాబ్దాల నుంచి ఉన్నదే. గడిచిన కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకుంటున్న మనోళ్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతుంది. అయితే.. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు.. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ 2.0తో వచ్చిన మార్పుల నేపథ్యంలో మనోళ్ల ఫారిన్ చదువుకు సంబంధించిన ప్లానింగ్ మారిపోయింది. గతంలో విదేశీ విద్య అన్నంతనే ఉన్న లెక్కలకు భిన్నంగా ఇప్పుడు ఆలోచనలు మారిన విషయాన్ని తాజాగా నిర్వహించిన ఆధ్యయనం ఒకటి స్పష్టం చేసింది.

దాదాపు 30 లక్షల మందికి పైనే విద్యార్థుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ రిపోర్టును రూపొందించారు. 2024-25లో విదేశీ విద్య అన్నంతనే అమెరికా మాత్రమే కాదు.. మిగిలిన దేశాలు కూడా అన్న భావన ఎక్కువైంది. ఈ క్రమంలో కొన్ని దేశాల మీద ఫోకస్ ఎంత ఎక్కువగా పెరిగిందన్న విషయం తాజా రిపోర్టు స్పష్టం చేస్తుంది. గతంలో అయితే అమెరికా లేదంటే కెనడా.. యూకే దేశాలు ముందు వరసలో ఉండేవి. ఆ మధ్యలో కొంతకాలం ఆస్ట్రేలియా బూమ్ నడిచింది.తాజా ఆధ్యయనం ప్రకారం 2024-25లో జర్మనీపై భారతీయ విద్యార్థుల ఆసక్తి వార్షికంగా 337 శాతం పెరిగింది. అంతకు ముందు ఏడాది ఇది 219శాతంగా ఉంది. న్యూజిలాండ్ మీద ఆసక్తి 6 శాతం నుంచి 2900 శాతం పెరిగితే.. మరింత ఆసక్తికరంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై 7 శాతం నుంచి 5400 శాతం ఆసక్తి పెరగటం గమనార్హం. చదువు పూర్తైన తర్వాత 18నెలల పాటు వర్కు వీసా లభిస్తుండటం జర్మనీకి సంబంధించిన పాజిటివ్ అంశంగా చెప్పాలి. దీనికి తోడు ప్రాశ్చాత్య దేశాల వర్సిటీలతో పోలిస్తే ఖర్చులు తక్కువగా ఉండటం.. కాస్తంత అందుబాటు దూరంలో ఉండటం యూఏఈకి పాజిటివ్ అంశంగా చెబుతున్నారు.న్యూజిలాండ్ విషయానికి వస్తే.. చదువు పూర్తైన తర్వాత మూడేళ్లు నివాసం ఉండేందుకు.. పని చేసేందుకు వర్కు వీసా ఇచ్చేందుకు ఆ దేశం ఆఫర్ చేస్తున్న ఇమ్మిగ్రేషన్ పాలసీ మన విద్యార్థులకు ఆకర్షణీయంగా మారినట్లుగా చెప్పాలి. గతానికి వర్తమానానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమంటే.. గతంలో విద్యార్థులు తాము ఫలానా వర్సిటీలో చదివామన్న గొప్పలకు పోయేటోళ్లు. ఇప్పుడు అందుకు భిన్నంగా చదువు మీద పెడుతున్న ఖర్చును పెట్టుబడిగా చూస్తూ.. చదువు పూర్తైన తర్వాత ఉపాధి అవకాశాల్ని లెక్కలోకి తీసుకుంటున్నారు.

అంతేకాదు.. ఖర్చులను వీలైనంత తక్కువగా ఉండే అవకాశాల్ని పరిశీలిస్తున్నట్లుగా తేలింది. స్పెషలైజేషన్ కు గతానికి మించి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నట్లుగా తేలింది. 40 శాతం విద్యార్థులు ఏఐ.. మెషిన్ లెర్నింగ్.. డేటా సైన్స్ లాంటి మాస్టర్స్ ప్రోగ్రామ్స్ పై ఆసక్తిని ప్రదర్శించటం కనిపిస్తోంది. కోర్సు చేసేందుకు అయ్యే ఖర్చు.. ఇతర ఖర్చులు కూడా మనోళ్లు పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా గుర్తించారు. ఇలాంటి వారు 75 శాతం మంది ఉండటం విశేషం.స్కాలర్ షిప్ కు 70 శాతం మంది.. కెరీర్ పురోగతికి 58 శాతం మంది.. మంచి జీతభత్యాలకు ఉన్న అవకాశాలకు 49 శాతం ఓట్లు వేశారు. తాము కోర్సు చేసేందుకు విద్యార్థుల టాప్ 5 ప్రయారిటీలో వర్సిటీ ర్యాంకింగ్ కు చోటు ఇవ్వకపోవటం కొత్త పరిణామంగా చెబుతున్నారు. అంతేకాదు విదేశీ విద్య కోసం వెళుతున్న అబ్బాయిలు.. అమ్మాయిల మధ్య గతంలో ఉన్న అంతరం అంతకంతకూ తగ్గుతోంది. ప్రస్తుతం అబ్బాయిలు 58 శాతం ఉంటే అమ్మాయిలు 42 శాతం ఉన్నట్లుగా అధ్యయనం తేల్చింది.

సమీకృత పాఠశాలలు.. కావాలి ప్రగతికి ప్రతీకలు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన. రాష్ట్రంలో దాదాపు ముప్పై సమీకృత పాఠశాలల నిర్మాణానికై మంత్రులు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గ్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సమీకృత పాఠశాలల నిర్మాణం పూర్తి అయితే విద్యారంగంలో తెలంగాణ ఒక గొప్ప మైలు రాయిని దాటినట్టే.. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే మన దేశం గణనీయమైన ప్రగతి సాధించలేదనే చెప్పాలి. మనకన్నా చిన్న దేశాలైన ఫిన్లాండ్, దక్షిణ కొరియా, జపాన్, డెన్మార్క్ అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయి. అక్కడ అందరికీ సమాన అవకాశాలున్నాయి. మన దేశంలో ప్రభుత్వ పాఠశాలలు ఉనికిలోకి వచ్చాక ప్రభుత్వాలు విద్య అందరికీ అందుబాటులో తేవాలనే సంకల్పంతో గిరిజన, ఎస్సీ, ఎస్టీ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు స్థాపించారు. ఈ విధమైన వర్గీకరణతో పాఠశాలలు నిర్మించడం వల్ల మంచి కన్నా చెడే జరిగింది అని చెప్పవచ్చు. భారత దేశం కేవలం వివిధ రాష్ట్రాలు గానే కాకుండా ప్రజలు కుల, మతాలు ప్రాతిపదికగా విభజించబడింది. ప్రభుత్వాలు కుల మతాలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి కుల మతాలను ప్రోత్సహిస్తూ పోషిస్తున్నాయి. తద్వారా కుల మత వ్యవస్థ మరింత వేళ్లూనుకుంటుంది. విద్యార్థి దశలోనే వారి లేత మనస్సులో ఒక విధమైన వివక్ష, వేర్పాటువాదం బీజం వేస్తుంది. బీద, ధనిక అనే భావం ఏర్పడుతుంది. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. అయితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సమాన అవకాశాలు ఉంటాయి అని చెప్పారు. కానీ ఆ పాఠశాలల్లో అందరికీ సమాన హక్కులు అవకాశాలు ఉండాలి. అగ్ర వర్ణ (%ఖీ%) లేదా ఇతర కులాలకు (%%)కూడా అంతే అవకాశం కల్పించాలి. విద్యను అభ్యసించడానికి బీదరికం, కులం అడ్డుగోడలు కారాదు. ఇప్పుడున్న %, ్జ, దీ% ల హాస్టళ్లు, పాఠశాలలు క్రమేపి పేర్లు మార్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌గా మార్చి అందరికీ సమాన స్థాయిలో అవకాశాలు కల్పించాలి. కులం, మతం, బీదరికం, ధనికం అనే వివక్షలేని విద్యను అందించాలి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో మాట్లాడుతూ ఎలాంటి కుల మత భేదాలు, విబేధాలు, తారతమ్యాలు లేని సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసే ఆధునిక పాఠశాలలు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అని వర్ణించారు. అదే కనుక నిజం కావాలంటే ఆయా స్కూళ్లను మరిన్ని స్థాపించాలి. ఇప్పుడున్న %, ్జ, దీ%, మైనారిటీ విద్యా సంస్థలను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గా మార్చాలి. అడ్మిషన్ పక్రియలో కులం, మతం, ఆదాయం అనే కాలమ్స్ తీసివేయాలి. విద్యకు బడ్జెట్లో పెద్ద పీట వెయ్యాలి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ప్రపంచ స్థాయి విద్యను అందించాలి. ఆధునికమైన, నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తే ప్రైవేటు విద్యా సంస్థలకు చరమ గీతం పాడవచ్చు. ప్రతి గ్రామ విద్యార్థికి అదే గ్రామంలో పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందించాలి. ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కళాశాలను స్థాపించాలి. అండర్ గ్రాడ్యుయేట్ విద్య విద్యార్థి అభిరుచి మేరకు నేర్చుకునే సౌలభ్యం కల్పించాలి పట్టణాలలో, నగరాలలో జూనియర్ కళాశాల స్థాయి విద్య వరకు తమకి సమీపంలోనే అందే ఏర్పాటు చెయ్యాలి. చదువులకోసం సుదూర ప్రయాణాలు చేయడం విలువైన సమయం వృథా చేయడమే అవుతుంది. విద్య పై పెట్టుబడి భారంగా కాకుండా బాధ్యతగా భావించి భవ్య భారతాన్ని నిర్మించడానికి సోపానంగా ప్రభుత్వాలు భావించాలి.

ఈ డిజిటల్ యుగంలో ఏ ఒక్కరూ విద్యకు దూరం కావద్దు. ప్రపంచంలో 20% జనాభా ఉన్న భారత్ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అయినా విద్యలో సర్వతోముఖాభివృది సాధించకపోవడం ప్రపంచ స్థాయి విద్యాలయాలు లేకపోవడం, ఉన్నత విద్యకోసం జర్మనీ, కెనడా , బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బాటపట్టడం ఎంతైనా విచారకరం. కేవలం విద్య అందివ్వడం, ఉపాధి అవకాశాలకోసం ప్రభుత్వాలపై ఆధారపడేట్లు కాకుండా ప్రతి విద్యార్థి స్వయం చోదక శక్తిగా ఎదిగే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. పాఠశాల స్థాయి నుండే పరిశ్రమలకు విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి దోహదపడాలి. విద్య, ఉపాధికోసం వలసలు పోయే పరిస్థితికి చెక్ పెట్టాలి.. విద్యను అభ్యసించడం అంటే కేవలం అక్షరాస్యులు కావడం కాదు. వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలి. శ్రమైక జీవన సౌందర్యానికి విద్యార్థులను తీర్చిదిద్దాలి. చిన్నప్పటి నుండే శ్రమించే తత్వాన్ని పాదుకొల్పాలి. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్.. ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్ ను ఇవ్వాలి.

పని వర్సెస్ జీతం... భారత్ లో పనివేళల గురించి దిగ్భ్రాంతికర నిజం!

హైదరాబాద్ పెన్ పవర్: భారతదేశంలో చిన్నప్పటి నుంచీ పిల్లలకు ఒక మాట చెబుతారు.. అదేమిటంటే.. కష్టపడి పనిచేస్తే ఫలితం బాగా ఉంటుంది అని. అయితే.. ప్రపంచంలోని మిగిలిన దేశాలతో పోలిస్తే ఈ నియమం లెక్క మారిపోతుంది. ప్రపంచ దేశాలలోని పని గంటలు, వేతనాలపై ఇటీవల వెలుగు చూసిన డేటా ఓ ఆశ్చర్యకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. ఇందులో భాగంగా... ఈ ప్రపంచంలోనే భారతీయులు అత్యధిక గంటలు పనిచేస్తున్నారు కానీ.. అతి తక్కువ సంపాదిస్తున్నారు అని. అవును... ఈ ప్రపంచంలోని టాప్ దేశాల్లోని ఉద్యోగులతో పోలిస్తే భారతీయుడు ఎక్కువ గంటలు పని చేస్తున్నాడు.. అయితే అందుకు పూర్తి భిన్నంగా అందరికంటే అత్యంత తక్కువ సంపాదిస్తున్నాడు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘణాంకాలు భారతీయుడిని చూసి ప్రపంచం జాలి పడేలా ఉన్నాయని చెప్పినా అతిశయోక్తి కాదేమో అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. ఈ విషయంలో అమెరికాకు భారత్ కు నక్కకూ నాగలోకానికీ ఉన్న తేడా ఉంది!

తాజా డేటా ప్రకారం... పని గంటల విషయంలో చైనా (48.5 గంటలు) మొదటి స్థానంలో ఉంటే.. 46.7 గంటలతో భారతదేశం రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ దేశాల ప్రజలతో పోలిస్తే ఈ దేశాల ప్రజలు ఆఫీసు లేదా ఫ్యాక్టరీలో గణనీయమైన ఎక్కువ సమయం గడుపుతున్నారు. అయితే దీనికి పూర్తి విరుద్ధంగా అమెరికాలో వారనికి సగటున 34.2 గంటలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇది భారతీయుడి సగటు వారం పని గంటలకంటే 12.5 గంటలు తక్కువ. ఇక సంపాదన విషయానికొస్తే... అగ్రరాజ్యం అమెరికాలో ఉద్యోగి లేదా కార్మికుడు వారంలో అతి తక్కువ గంటలు (34.2 గంటలు) పనిచేస్తూ.. అత్యధికంగా నెలకు సుమారు రూ.5.6 లక్షలు సంపాదిస్తున్నాడు. దానికి పూర్తి విరుద్ధంగా అత్యధికంగా 46.7 గంటలు పనిచేస్తు.. పనిలో రెండో స్థానంలో ఉన్న భారతీయుడు నెలకు అత్యల్పంగా రూ.32,000 మాత్రమే సంపాదిస్తున్నాడు. ఈ గణాంకాలు అత్యంత షాకింగ్ గా



ఉన్నాయనే చెప్పాలి!అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... భారతదేశంలో రూ.32,000 అంటే అమెరికాలో కంటే చాలా ఎక్కువ. ఉదాహరణకు అమెరికాలో ఓ వ్యక్తి నెలకు ఇలా రూ.32,000 స్థాయిలో సంపాదించడం అంటే అది తీవ్ర పేదరికంగా పరిగణించబడుతుంది. అక్కడ అద్దెలు, ఆహారం సేవల ఖర్చులతో పోలిస్తే భారత్ లో ఖర్చులు చాలా తక్కువని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ డేటాతో ఓ విషయం స్పష్టం అవుతుంది.. అదేమిటంటే.. ఎక్కువ గంటలు ఎల్లప్పుడూ ఎక్కువ డబ్బుతో సమానం కాదు!

ఈ సందర్భంగా దేశాల వారీగా వారానికి చేసే పని గంటలు, సంపాదన వివరాలు ఇప్పుడు చూద్దామ్...!

అమెరికా - 34.2 గంటలు - రూ.5,60,520
స్విట్జర్లాండ్ - 42.0 గంటలు - రూ.5,45,490
జర్మనీ - 40.0 గంటలు - రూ.4,56,300
జపాన్ - 40.0 గంటలు - రూ.3,12,300
చైనా - 48.5 గంటలు - రూ.2,73,690
దక్షిణ కొరియా - 36.0 గంటలు - రూ.2,56,140
భారతదేశం - 46.7 గంటలు - రూ.32,000

'పార్టీ శాశ్వతం.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం'.. లోకేష్ కీలక వ్యాఖ్యలు!

హైదరాబాద్ పెన్ పవర్: పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు (రీజనల్ కో ఆర్డినేటర్స్) తో తాజాగా విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా.. ఈ ఏడాదిన్నరలో టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... కూటమి అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నరలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని రీజనల్ కో ఆర్డినేటర్స్ కు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. అందులో పనితీరు బాగాలేని వారిని పిలిపించి పార్టీ కౌన్సెలింగ్ ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా... పదవులకు అతీతంగా అందరికీ పార్టీనే సుప్రీం అని తెలిపారు. ఈ సందర్భంగా... సచివాలయం అద్దె ఇల్లు లాంటిది అయితే, పార్టీ సొంత ఇల్లు లాంటిదని చెప్పిన లోకేష్... అధికారంలో ఉన్నప్పుడే సచివాలయంలో ఉంటామని.. అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ శాశ్వతమని గుర్తు చేశారు. ఈ క్రమంలో.. ఎంత పెద్ద నాయకులకైనా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని.. అందరూ పార్టీ లైన్ కి లోబడి పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్స్ తో సుమారు రెండున్నర గంటలపాటు భేటీ అయిన

లోకేష్.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని.. ఎమ్మెల్యేల పనితీరును పరిశీలించడం మొదలు, జిల్లా ఇన్ ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలని తెలిపారు. ఇదే సమయంలో... గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలని సూచించిన ఆయన... దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్ ల అధ్యక్షులు లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ కార్పొరేషన్ లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సూచించారు. ఏది ఏమైనా... లోకేష్ పరిపాలనకు, తన శాఖలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో పార్టీకీ అంతే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు లోకేష్ కు పరిపాలన, పార్టీ రెండు కళ్లుగా మారిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే అటు పరిపాలనను, ఇటు పార్టీ పనులను బేరీజు వేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఇది అటు ప్రజలకు, ఇటు కార్యకర్తలకు కూడా శుభపరిణామం!

అంతరిక్షంలో హాలిడేస్... భూమి-అంగారకుడి మధ్య కనెక్షన్ కట్ ఎందుకంటే..!



హైదరాబాద్ పెన్ పవర్: భూమిపై ఉన్న మనిషి తదుపరి మజిలీ అంగారకుడిపైనే అనే చర్చ బలంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా మనిషి మనుగడకు అంగారక గ్రహమే సురక్షితమని.. 2026 చివరి నాటికి స్టార్ షిప్ రాకెట్ ఆ గ్రహానికి సిబ్బందిని పంపే అవకాశం 50% ఉందని చెబుతున్నారు ఎలాన్ మస్క్. ఆ సంగతి అలా ఉంటే.. ప్రస్తుతం అంగారక గ్రహానికి, భూమికి మధ్య ఒకరు అడ్డు వచ్చారు.. ఫలితంగా అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు అంతా చీకటే!అవును... అంగారక గ్రహంతో నాసా అన్ని రకాల సంబంధాలను కోల్పోనుంది. ఇందులో భాగంగా... ఆ గ్రహంపై ఉన్న అన్ని రోవర్లు, ఆర్బిటర్లు, ల్యాండర్లు కొన్ని వారాలపాటు రేడియో-సైలెంట్ గా మారిపోనున్నాయి. ఫలితంగా.. నీలి గ్రహం భూమి.. ఎర్ర గ్రహం అంగారకుడితో అన్ని సంబంధాలనూ కోల్పోతుంది. దీనికి కారణం... ఈ రెండు గ్రహాల మధ్య సూర్యుడు అడ్డుగా రావడమే. దీనినే సౌర సంయోగం (సోలార్ కన్జంక్షన్) అని అంటారు. వాస్తవానికి భూమి, అంగారక గ్రహాల మధ్య ఎల్లప్పుడూ నిరంతర దృశ్యమానత ఉండదు! ఈ క్రమంలో.. దాదాపు ప్రతీ రెండు భూ సంవత్సరాలకు ఒకసారి భూమికి, అంగారకుడి మధ్య సూర్యుడు వచ్చి, వాటి మధ్య దృశ్యాన్ని అడ్డుకుంటాడు. ఇలా ఈ రెండు గ్రహాల మధ్య సూర్యుడు అడ్డు వచ్చినప్పుడు.. ఇవి రెండు ఎదురెదురుగా ఒకదానికి ఒకటి కనిపించదు.. ఇదే సమయంలో సూర్యుని ప్రభావంతో ఈ రెండు గ్రహాల మధ్య సిగ్నల్స్ ఉండవు. ఫలితంగా భూమిపై ఉన్న గ్రౌండ్ కంట్రోల్ వ్యవస్థలు.. అంగారక గ్రహాన్ని చూడలేవు. ఇదే సాయంలో.. అంగారక గ్రహంపై ఉన్న ల్యాండర్లు, రోవర్లు, ఆర్బిటర్లు భూమినీ చూడలేవు. ఫలితంగా... ఎర్రగ్రహానికి, నీలి గ్రహానికి మధ్య చీకటితో పాటు సిగ్నల్స్ కు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో.. అంగారక గ్రహంపై అంతరిక్ష నౌకలు భూమికి సంకేతాలు పంపినప్పుడు.. సూర్యుని నుంచి వచ్చే చార్జ్ కణాలు రేడియో తరంగాలతో జోక్య చేసుకుంటాయి.. ఫలితంగా భూమికి చేరే డేటాలో అంతరాలు ఏర్పడాయి. ఇదే సమయంలో.. అంగారకుడి ఉన్న అంత్రరిక్ష నౌకకు భూమి నుంచి ఆదేశాలను పంపితే.. వాటినీ సూర్యుని చార్జ్ కణాలు వక్రీకరించి.. అంతరిక్ష నౌకను గందరగోళానికి గురిచేసి, వాటిని తీవ్ర ప్రమాదంలో పడేస్తాయి. సౌర సంయోగం వల్ల ఏర్పడిన ఈ తాత్కాలిక బ్లాక్ అవుట్ నేపథ్యంలో ఇంజినీర్లు అంగారక గ్రహంపై ఉన్న అంతరిక్ష నౌకకు ముందుగా ప్రోగ్రామ్ చేయబడిన సూచనలను పంపవలసి ఉంటుంది.

ఆ కళ్లద్దాలతో గుడిలోకి వెళ్లి రికార్డు చేసిన సింగపూర్ వ్యక్తి అరెస్టు



హైదరాబాద్ పెన్ పవర్: కేరళలోని శ్రీ అనంత పద్మనాభస్వామి గుళ్లో ఒక విదేశీయుడి దుర్మార్గపు ఆలోచనకు అక్కడి భద్రతా సిబ్బంది బ్రేకులు వేశారు. అతని ప్రయత్నం ఫెయిల్ అయ్యేలా చేశారు. కెమేరా అమర్చిన స్మార్ట్ కళ్లద్దాలను ధరించి ఆలయంలోకి ప్రవేశించిన అతను.. ఆలయం లోపల ప్రాంతాన్ని రికార్డు చేసే పాడు పనికి తెర తీశారు. ఇతడి పాడు పనిని గుర్తించిన భద్రతా సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పజెప్పిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శనివారం చోటు చేసుకున్న ఈ ఉదంతం కలకలాన్ని రేపింది. ఇంతకూ అతడెవరు? అతడిప్పుడు ఎక్కడ? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే. సింగపూర్ లోని నార్త్ షోర్ డ్రైవ్ ప్రాంతానికి చెందిన 49 ఏళ్ల తిరునీపనార్ ఇటీవల భారతదేశానికి వచ్చాడు. శ్రీలంక మూలాలు ఉన్న ఇతను.. కేరళలోని ప్రఖ్యాత శ్రీఅనంత పద్మనాభస్వామి టెంపుల్ లోకి వెళ్లాడు. గుళ్లోకి వెళ్లిన అతని ఉద్దేశం వేరు. గుడి లోపలి ప్రాంతాల్ని రికార్డు చేయాలన్న తప్పుడు ఉద్దేశంతో స్మార్ట్ కళ్లద్దాల్ని ధరించి టెంపుల్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆలయం లోపలకు ప్రవేశించిన తర్వాత తన పని మొదలు పెట్టాడు. ఆలయం ఉత్తరం ప్రాంతాన్ని.. తులాభారం మండపంతో పాటు ఇతర ప్రదేశాల్ని రికార్డు చేశాడు. అతడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటం.. మిగిలిన భక్తుల మాదిరి అతడి తీరు లేకపోవటంతో అక్కడి భద్రతా సిబ్బంది అతడ్ని అనుమానించారు. వెంటనే.. అతడ్ని అడ్డుకొని.. అతడి కళ్లద్దాల్ని పరిశీలించారు. ఈ క్రమంలో అతను ఆలయం లోపలి కొన్ని ప్రాంతాల్ని రికార్డు చేసిన వైనాన్ని గుర్తించి.. అదుపులోకి తీసుకున్నారు. కళ్లద్దాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉదంతంపై కేసు నమోదు చేసిన పోలీసులు అతడికి నోటీసులు అందజేశారు. ఈ ఉదంతంపై దర్యాప్తు చేస్తున్నారు. సదరు విదేశీయుడ్ని ఈ రోజు (ఆదివారం) విచారణకు రావాలని ఆదేశించారు. అతను ఈ పని ఎందుకు చేశాడు? అతని బ్యాక్ గ్రౌండ్ వివరాలు ఈ రోజు విచారణ వేళ బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్ వార్నింగ్ విన్నారా?

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త చర్చకు తెర తీశారు. రోటీన్ కు భిన్నంగా ఆయన వ్యవహరించారని చెప్పాలి. సాధారణంగా వేడుకలు.. పర్వదినాల సందరరేగా నిర్వహించే కార్యక్రమాలకు హాజరయ్యే ముఖ్యమంత్రులు కాస్తంత మ ృదువుగా మాట్లాడటం కనిపిస్తుంది. అందుకు భిన్నంగా ఆయన కాస్తంత హెచ్చరిక స్వరంతో వ్యాఖ్యలు చేయటం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలకు తావు లేదని.. ఎవరి మతానని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలన్నారు.మత ప్రాదిపదికన దాడులు చేయాలని చూసిన వారిని.. అలాంటి ఘటనల్ని రాష్ట్ర ప్రభుత్వం అణిచివేసిన విషయాన్ని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. 'ఇతర మతాల్ని కించపరిస్తే శిక్షించే విధంగా కరా?టక తరహాలో అసెంబ్లీలో చట్టం తెస్తాం. ఎవరైనా ఇతర మతాలను కించపరిచేలా ప్రసంగించినా.. దాడులకు పాల్పడినా కఠినంగా శిక్షించేలా ఉన్న చట్టాలను కూడా సవరిస్తాం. అన్ని మతాలకు సమాన గౌరవాన్ని కల్పిస్తాం' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

ద్వేషించే వారిని సైతం ప్రేమించాలనన ఏసుక్రీస్తు బోధనలే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచిగా పేర్కొన్న సీఎం రేవంత్.. మరో ఆసక్తికర వ్యాఖ్యను చేశారు. మైనార్టీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదని.. అది వారి హక్కుగా పేర్కొన్న రేవంత్.. అన్ని మతాల్ని సమానంగా గౌరవించాలన్న సందేశాన్ని ఇచ్చారు. ఓవైపు తియ్యగా మాట్లాడుతూనే.. మరోవైపు మత విద్వేషాల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారికి వార్నింగ్ ఇచ్చిన వైనం ఆసక్తికరంగా మారిందని చెప్పాలి.

మంత్రి నారాయణ.. మాజీ మంత్రి గంటా మనమడి ఘనత

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రాలతో సంబంధం లేకుండా కొందరు రాజకీయ నాయకులు.. కొన్ని ప్రముఖుల కుటుంబాలు తెలుగు ప్రజలకు సుపరిచితం. ఈ కోవలోకే వస్తారు ఏపీ మంత్రి నారాయణ.. ఏపీకి చెందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. వీరిద్దరికి మనమడైన ఎనిమిదేళ్ల జిషు? ఆర్యన్ సాధించిన రికార్డు చూసినప్పుడు పిట్ట కొంచెం కూత ఘనం అన్న సామెత గుర్తుకు రాక మానదు. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ చిచ్చరపిడుగు పేరు నమోదైంది. ఇంతకూ ఇతగాడు సాధించిన రికార్డు చూసినప్పుడు.. పిల్లాడి టాలెంట్ కు ఫిదా కావాల్సిందే.నిమిషం వ్యవధిలో (60 సెకన్లు సుమా) 216 డెసిమల్స్.. గోల్డెన్ రేషియోను నాన్ స్టాప్ గా చెప్పేసిన ఆర్యన్ గిన్నిస్ బుక్ లో చోటు దక్కించుకున్నాడు. దీన్ని చదివినప్పుడు.. పిల్లాడి తాతల బ్యాక్ గ్రౌండ్ నేపథ్యంలో.. చిన్నారిని తక్కువగా అంచనా వేయటం పొరపాటే అవుతుంది. ఎనిమిదేళ్ల చిన్న వయసులో ఇతడు సాధించిన రికార్డు అసాధారణమైనది. ఇంతకూ ఈ పోటీ ఎలా ఉంటుంది? ఆ పిల్లాడు ఎంతటి క్లిష్టమైన అంశాన్ని ఆచీవ్ చేశాడన్నది చూస్తే.. పిల్లాడి బ్రెయిన్ ఎంత షార్ప్ గా ఉంటుందో అర్థమవుతుంది.గోల్డెన్ రేషియో సుమారు 1.6180339887.... అనేది ఒక ఇరేషనల్ నంబర్. అంటే.. దాని దశాంశాలు ఎప్పటికి ముగియవు. అదే సమయంలో ఈ క్రమ పద్ధతిలోనూ రిపీట్ కావు. దీంతో.. ప్రతి అంకెను విడిగా గుర్తుంచుకోవాలి. అలాంటిది 216 అంకెల్ని గుర్తు పెట్టుకోవటం అంటే సామాన్యమైన విషయం కాదు. అందులోనూ నిమిషం వ్యవధిలో అంటే చాలా అంటే చాలా కష్టమైన పని. సాధారణంగా ఒక సగటు స్థాయి వ్యక్తి తన షార్ట్ టర్మ్ మెమరీలో 5 నుంచి 9 అంకెల్ని మాత్రమే గుర్తు పెట్టుకునే వీలుంది.నారాయణ.. గంటా మనమి విషయానికి వస్తే.. నిమిషం వ్యవధిలో 216 అంకెల్ని పలకటానికి అతడికి ఒక్కో అంకెను చెప్పేందుకు కేవలం 0.27మిల్లీ సెకన్ల సమయమే ఉంటుందన్నది మర్చిపోకూడదు. 216 నంబర్లను మర్చిపోకుండా ఒకేలాంటి ఫ్లోలో పూర్తి చేయటం అసాధారణ మెమరీతోనూ.. అత్యంత కష్టమైన శిక్షణతోనూ సాధ్యమవుతుంది. ఇలాంటి ఫీట్లను మెమరీ అథ్లెట్స్ పూర్తి చేస్తారు. కాకుంటే.. ఎనిమిదేళ్ల వయసులోనే అంటే మాత్రం.. ఈ పిల్లాడు అసాధారణ మెమరీతో పాటు.. అత్యంత చురుకైన పిల్లాడిగా చెప్పాల్సిందే. ఈ తరహా ఫీట్ సాధించాలంటే ఏకాగ్రతతో పాటు.. కఠినమైన ప్రాక్టీస్ తోనే సాధ్యమని చెప్పాలి.ఇక.. ఈ పిల్లాడి తల్లిదండ్రుల గురించి తెలుసుకోవాల్సిందే. ఆర్యన్ తండ్రి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కొడుకు. అతడి పేరు రవితేజ. ఇక.. ఆర్యన్ తల్లి మంత్రి నారాయణ కుమార్తె శరణి. ఆర్యన్ తల్లిదండ్రులు ఇద్దరు నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు. చివరగా..మరో ఆసక్తికర అంశాన్ని చెప్పి ముగించాలి. పేరుకు తగ్గట్లు ఉండటం చాలా అరుదుగా కనిపిస్తుంటారు. ఈ మేజిక్ పిల్లాడి పేరుకు అర్థం వెదికితే.. జిషు? అంటే విజేత అని అర్థం. ఆర్యన్ అంటే గొప్ప/విద్యావంతుడని అర్థం. చాలా సందరాల్లో జిషు? అనే పేరున్న అబ్బాయిలు తెలివైనవారిగా.. ద ృఢ సంకల్పాన్ని కలిగి ఉంటారని చెబుతుంటారు.

ఎప్ స్టీన్ సెలిక్స్ కుంభకోణం.. ట్రంప్ ఫొటోతో సహా 16 ఫైళ్లు మాయం చేశారే



హైదరాబాద్ పెన్ పవర్: ఎప్ స్టీన్ సెలిక్స్ కుంభకోణం కేసు మరోసారి అంతర్జాతీయ స్థాయిలో సంచలనం స ృష్టించింది. అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన కీలక పత్రాల్లో కొన్ని ఫైళ్లు అకస్మాత్తుగా మాయమవ్వడం ఇప్పుడు రాజకీయ దుమారానికి దారితీసింది. ముఖ్యంగా ఈ మాయమైన ఫైళ్లతో డొనాల్డ్ ట్రంప్ కు సంబంధించిన ఫొటోలు ఉన్నాయనే వార్త ఈ వివాదాన్ని మరింత ముదిరేలా చేసింది.

ఏమిటీ వివాదం ?

ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన జెఫ్రీ ఎప్ స్టీన్ సెలిక్స్ కుంభకోణం కేసులో అమెరికా ప్రభుత్వం పారదర్శకత కోసం కొన్ని రహస్య పత్రాలను బహిరంగ పరుస్తోంది. శుక్రవారం న్యాయ శాఖ వెబ్ సైట్ లో ఈ పత్రాలను ఉంచగా.. కొన్ని గంటల్లోనే సుమారు 16 కీలక ఫైళ్లు అద ృశ్యమయ్యాయి.

మాయమైన ఫైళ్లలో అత్యంత సున్నితమైన అంశాలున్నాయని సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఆయన భార్య మెలానియా, జెఫ్రీ ఎప్ స్టీన్, గిస్లెన్ మాక్స్ వెల్ కలిసి ఉన్న ఫొటోలు ఉన్నట్లు తెలుస్తోంది. బాధితుల నుంచి ఎఫ్.బీఐ సేకరించిన కీలక వాంగ్మూలాలు ఉన్నట్టు సమాచారం. న్యాయశాఖకు సంబంధించిన కొన్ని గోప్యమైన అంతర్గత సమాచారం దాచేసినట్టు సమాచారం. గతంలో విడుదల చేసిన జాబితాలో బిల్ క్లింటన్ , మైఖేల్ జాక్సన్ వంటి ప్రముఖుల పేర్లు/ఫొటోలు ఉన్నప్పటికీ ట్రంప్ ఫొటోలు ఉన్న ఫైళ్లు మాయమవ్వడం అనుమానాలు తావిస్తోంది.

లిస్టులో ఉన్న ప్రముఖులు వీరే..

తాజాగా విడుదలైన ఫొటోలలో కేవలం నేరగాళ్లే కాకుండా.. సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులు కనిపించడం విస్తుగొలుపుతోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ప్రపంచ ప్రఖ్యాత భాషావేత్త నోవమ్ చోమ్స్కీ , ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు వూడీ అలెన్ లాంటి వారు ఉండడం చూసి అంతా షాక్ అవుతున్నారు. గతంలోనే వీరికి ఎప్ స్టీన్ తో సంబంధాలు ఉన్నాయని వార్తలు వచ్చినప్పటికీ తాజా చిత్రాలు ఆ బంధాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. ఫొటోలతో పాటు కొన్ని కీలకమైన చాటింగ్ స్క్రీన్ షాట్ లను కూడా కమిటీ బయటపెట్టింది. అందులో 'నేను ఇప్పుడే అమ్మాయిలను పంపుతున్నాను' అనే అర్థం వచ్చే సందేశాలు ఉన్నట్లు సమాచారం. ఇది ఎప్ స్టీన్ నడిపిన అంతర్జాతీయ సెక్స్ ట్రాఫికింగ్ నెట్ వర్క్ ఎంత బలంగా ఉందో తెలియజేస్తోంది. అంతేకాకుండా రష్యా, ఉక్రెయిన్, లిథువేనియా వంటి దేశాలకు చెందిన మహిళల పాస్ పోర్టుల కాపీలు కూడా అక్కడ లభ్యమయ్యాయి. అయితే భద్రతా కారణాల ద ృష్ట్యా ఆ మహిళల పేర్లను వివరాలను అధికారులు బ్లర్ చేశారు. తూర్పు యూరప్ దేశాల నుంచి యువతులను ప్రలోభ పెట్టి అమెరికాకు రప్పించి వారిని ప్రముఖుల కోసం వినిగించేవారని ఈ ఆధారాలు నిరూపిస్తున్నాయి.

రాజకీయ దుమారం

ఈ ఘటనపై డెమోక్రాట్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. హౌస్ ఓవర్ సైట్ కమిటీ సభ్యులు అటార్నీ జనరల్ పామ్ బోందీపై విమర్శలు గుప్పించారు. అమెరికా ప్రజలకు నిజాలు తెలియాలి. ప్రభుత్వం ఇంకా వేటిని కప్పిపుచ్చాలని చూస్తోంది అని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. ఈ ఫైళ్లు సాంకేతిక కారణాల వల్ల అద ృశ్యమయ్యాయా? లేక ఎవరినైనా రక్షించేందుకు ఉద్దేశపూర్వకంగా తొలగించారా? అన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది.

ప్రస్తుతానికి అమెరికా న్యాయశాఖ ఈ విషయంపై అధికారికంగా ఎటువంటి వివరణ ఇవ్వలేదు. ఒకవేళ ఇవి ఉద్దేశపూర్వకంగా తొలగించినట్లు తేలితే.. ఇది అమెరికా రాజకీయాల్లో పెను సంచలనానికి దారితీసే అవకాశం ఉంది. బాధితులకు న్యాయం జరగాలంటే పూర్తి పత్రాలను బహిర్గతం చేయాలని మానవ హక్కుల సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి.

నచ్చినోళ్లతో మేజర్ యువతి కలిసి ఉండొచ్చన్న తెలంగాణ హైకోర్టు

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక యువకుడు రాసిన లేఖకు స్పందించటం.. దాని తదనంతరం చోటు చేసుకున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. మేజర్ అయిన యువతి తనకు నచ్చిన వ్యక్తితో జీవించే హక్కు ఆమెకు ఉందన్న విషయాన్ని టీ హైకోర్టు తాజాగా మారోసారి స్పష్టం చేసింది. అంతేకాదు.. యువతి నిర్బంధంపై ఆమె ప్రేమికుడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖపై స్పందించటమేకాదు..తాజాగా ఆ కేసు విచారణను క్లోజ్ చేసి.. కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంతకూ అసలేం జరిగిందంటే..వేర్వేరు వర్గాలకు చెందిన ఇద్దరు ప్రేమికులు ఇంటి నుంచి వెళ్లిపోయారు. అయితే.. యువతి కుటుంబం నుంచి సమస్యలు ఉండటంతో తమ భద్రత అంశంపై తుకారం గేట్ పోలీసుల్ని ఈ ప్రేమికులు ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచన చేసిన పోలీసులు.. సదరు యువతిని కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శక్తి సదన్ కు తరలించారు.ఈ పరిణామానికి హతాశుడైన యువకుడు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తన వేదనను తెలియజేస్తూ.. వివరాలతో ఒక లేఖ రాశారు. దీంతో ఆ లేఖను సుమోటో హెబియస్ కార్పస్ పిటిషన్ గా స్వీకరించిన హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ పై జస్టిస్ మౌసమీ భట్టాచార్య.. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ లతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీ చేసింది.ప్రేమికులతో పాటు యువతి తల్లిని కూడా న్యాయస్థానానికి పిలిపించి విచారణ చేపట్టారు. కోర్టు విచారణలో సదరు యువతి తన తల్లితో కలిసి ఉండటానికి ఇష్టపడలేదు. మేజర్ అయిన ఆమె తన ప్రేమికుడితో కలిసి ఉంటానని స్పష్టం చేసింది. దీంతో.. మేజర్ అయిన యువతి ఇష్టానుసారం జీవించే అవకాశాన్ని కల్పిస్తూ.. తక్షణం ఆమెను శక్తిసదన్ నుంచి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు.విచారణ సందరరేగా యువకుడి నేర చరిత్ర ఉందన్న యువతి తల్లి ఆరోపణలకు స్పందించిన న్యాయస్థానం.. అలాంటి ఏదైనా అవాంఛనీయ సంఘటన ఏర్పడితే మాత్రం చట్టప్రకారం చర్యలు తీసుకోవటానికి యువతి తల్లికి అవకాశం ఉంటుందని పేర్కొంటూ పిటిషన్ విచారణను ముగించారు. దీంతో.. వేర్వేరుగా ఉన్న ప్రేమికులు హైకోర్టు ఆదేశాలతో ఒక్కటైన పరిస్థితి.

ఏపీలో పొలిటికల్ 'పందెం' కోళ్లు.. కలిసిపోతున్నాయి.. !

హైదరాబాద్ పెన్ పవర్: సంక్రాంతి పండుగకు మరో 25 రోజుల సమయం ఉంది. ఇప్పటి నుంచే ఉభయ గోదావరి జిల్లాల్లో పందెం కోళ్లు కొక్కరకో.. అంటున్నాయి. బరులు.. గిరిలు.. గీస్తున్నారు. వాటాలు వేసుకుంటున్నారు. జిల్లాకు ఇద్దరు చొప్పున %--%నాయకులు%--% కూడా ఆధిపత్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కోడి పందేలు.. ఇతరత్రా సంప్రదాయ కార్యక్రమాల పేరుతో హడావుడికి రెడీ అయ్యారు. అయితే..ఎప్పుడూ ఉండేదే అని ఈ సారి సరిపెట్టుకునే అవకాశం లేదు.ఎందుకంటే.. ఈ దఫా వాటాల కోసం.. అందరూ కలిసిపోయారు. పార్టీలు, రాజకీయాలు వంటివి చూడకుండా.. అందరూ కలసి కట్టుగా పందెం కోళ్లతో ఏకమయ్యారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఎప్పుడూ ఈ సందప్రదాయం కొనసాగుతున్నా..ఇప్పుడు ఇదే తరహా రాజకీయం క ృషా?, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు విస్తరించింది. ఇక్కడ కూడా ఈ దఫా భారీ ఎత్తున బరులు రెడీ అవుతున్నాయి. అందరూ కలిసి మెలిసి పోతున్నారు. సంప్రదాయ పండుగలకు రాజకీయాలు అడ్డురావని నేరుగా చెబుతున్నారు.చిత్రం ఏంటంటే..చాలా మంది టీడీపీ నాయకులు.. వైసీపీకి చెందిన వారి నుంచి, వైసీపీ నేతలు.. వేరే మరో పార్టీ నాయకులను కూడా సొమ్ములు తీసుకుంటున్నారట. ఈ విషయం పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది. అందరూ కలివిడిగా.. ఆడుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే ఎవరికి ఏయే బరులు కావాలో కూడా.. నిర?యించుకున్నారు. రెండు రోజుల కిందట .. పశ్చిమలోని ఓ నియోజకవర్గం లో పెద్ద సమావేశం నిర్వహించి.. జిల్లా వ్యాప్తంగా చేపట్టే బరులపై నిర?యానికి వచ్చారు.దీనికి మరో కారణం కూడా.. ఒకరిని వదిలి మరొకరు ఉండకపోవడానికి కారణం.. రచ్చ చేయకూడదన్న ఉద్దేశమేనని తెలుస్తోంది. పోలీసులు సమాచారం.. మీడియా కు సమాచారం ఇవ్వడం.. న్యాయపోరా టం పేరుతో పిటిషన్లు వేయడం.. వంటివి లేకుండా.. అందరూ కలిసి కట్టుగా ముందుకు సాగేందుకు.. పది రూపాయలు వెచ్చించి.. 100 రూపాయలు వెనుకేసుకునేందుకు కలివిగా ముందుకు సాగాలని నిర?యించారు. గుంటూరుకు చెందిన మాజీ ఎంపీ ఒకరు పశ్చిమలో బరులను లీజుకు తీసుకున్నారు. నెల్లూరుకు చెందిన వైసీపీ నేత ఒకరు గుడివాడలో బరులకు సిద్ధమయ్యారు. ఇలా.. అందరూ కలివిడిగా.. పందెం కోళ్లకు రెడీ అయ్యారు.!!. కానీ,ఈ కలివిడి అభివ ృద్ధిలోనూ ఉంటే బాగుంటుంది కదా! అంటే.. ఆ ఒక్కటి అడగొద్దని చెబుతున్నారు.

పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

హైదరాబాద్ పెన్ పవర్: పెబ్బేరు జడ్పీహెచ్ఎస్ 1977%-%78 పదో తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు అంబరాన్నంటాయి. 47 ఏళ్ల తరవాత తమ క్లాసులోని పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిరాం పంక్షన్ హాల్లో కలుసుకున్నారు. తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులకు గురు భక్తితో శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. తమ బాల్యాన్ని నెమరేసుకున్నారు. చిన్నతనం వారు చేసి క్లాసు రూములో చేసిన అల్లరి, పంతులు, టీచరమ్మలతో తిన్న బెత్తం దెబ్బలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. 47 ఏళ్లుగా ఎవరికివారే ఉన్న అందరిని ఒకతాటి పైకి చేర్చేదుకు కొంతం నరేందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి కృషి చేశారు. క్లాసులో ఉన్న 40 మంది విద్యార్థులను ఒక చోట చేర్చి స్వర్ణోత్సవాలను విజయవంతం చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖులైన కృష్ణకుమార్ రెడ్డి, జంబులాచారి, షబ్బీర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో గురువులు రామి రెడ్డి, హనుమంత్ రెడ్డి, రాఘవా చారి, విమల టీచర్, విద్యార్థులు అఫ్సర్, శ్రీనివాసులు శెట్టి, బాలయ్య, కుతుబుద్దీన్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, హేమ సుందర్ రెడ్డి, సర్వేశ్వర్ గౌడ్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రఘువర్ధన్, హైమావతి, సరళ, సత్యా రెడ్డిచెన్నమ్మ, కృష్ణా రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయ చేసిన నూతన సర్పంచ్

- నిరుడి దాసు సర్పంచ్ వేల్పుగొండ

హైదరాబాద్ పెన్ పవర్: టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామానికి చెందిన దాసరి రాజు వయస్సు(30) జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లి కూలీ పని చేసుకుంటూ జీవించేవాడు. అనుమానాస్పద స్థితిలో రాజు శనివారం రాత్రి హైదరాబాద్ లో ఉరివేసుకొని చనిపోయాడు. విషయం తెలుసుకున్న గ్రామ నూతన సర్పంచ్ నిరుడు దాసు మృతిచెందిన రాజు కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. గ్రామంలో నిరుపేద కుటుంబలకు తనవంతు ఆర్థికసాయం ఎల్లప్పుడూ ఉంటుందన్ని తెలిపారు. ఇందులో ఉపసర్పంచ్ ఎంపీ సుధాకర్, గ్రామ పెద్దలు మోహనగారి రాఘవేందర్, గంధం అబ్రహం, కాలాలి సాయగౌడ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీలో పర్యటించిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..

ఎల్బీనగర్, పెన్ పవర్: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం మార్నింగ్ వాక్ సందర్భంగా రాఘవేంద్ర కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీవాసులు భూగర్భ డ్రైనేజ్ మ్యాన్‌హోల్ కవర్ల సమస్యలు, వీధి విద్యుత్ దీపాలు సరిగా పనిచేయకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత శాఖాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, రాఘవేంద్ర కాలనీలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంఘి అశోక్, కాలనీ సెక్రటరీ చిన్న, హరినాథ్ బాబు, అచ్చయ్య నాయుడు, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా దోస్తీ స్పోర్ట్ దోశ టిపిన్ సెంటర్

హైదరాబాద్ పెన్ పవర్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని తాళ్ల బస్తీ లో దోస్తీ స్పోర్ట్, దోశ టిపిన్ సెంటర్ ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రావూరి శ్రీజ, శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, నాయకులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, బాబు సత్యనారాయణ, పిట్టల శ్రీనివాస్, సత్యమూర్తి, బ్రహ్మయ్య, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్ వైనాల ప్రవీణ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం...

రంగారెడ్డి పెన్ పవర్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, అన్ని దానాలలో రక్తదానం అత్యంత గొప్పదని సిసిఎస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ గాదరి మనోహర్ అన్నారు. మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం వైదేహినగర్ పార్క్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సిసిఎస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ గాదరి మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను ఆయన అభినందించి, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అన్ని దానాలలో రక్తదానం అత్యంత గొప్పదని అన్నారు. రక్తదాతలే సమాజానికి నిజమైన హీరోలని పేర్కొన్నారు. ఈ తరహా శిబిరాన్ని ఏర్పాటు చేసిన చేపూరి శంకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షులు కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ, చేపూరి శంకర్ ఒక గొప్ప సామాజిక కార్యకర్తని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ మాట్లాడుతూ, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రోజుకు సుమారు 12 వేల మంది తలసేమియా బాధితులు మరణిస్తున్నారని, వారి ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యువత ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలి...

ఘనంగా జిమ్ & ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించిన: మర్రి నిరంజన్ రెడ్డి..

హైదరాబాద్ పెన్ పవర్: .:యువత ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని టీసీఎస్ ప్రక్కన ఏర్పాటు చేసిన జీవీ ఫిట్‌నెస్ అరేనా (GV Fitness Arena) జిమ్ & ఫిట్నెస్ సెంటర్‌ను టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, నేటి యువత ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వ్యాయామం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. ఇటువంటి ఫిట్నెస్ సెంటర్లు ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు జీ. వెంకటప్రసాద్, రవిరాజ్, నాయకులు కోరే జంగయ్య, పాండు రంగారెడ్డి, పల్లె గోపాల్ గౌడ్, పల్లె రజనీకాంత్ గౌడ్, బండ రాజు, మైపాల్, ప్రభాకర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ గౌడ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీలోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తాం..

సాయిరాం కాలనీలో పర్యటించిన: వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



ఎల్బీనగర్, పెన్ పవర్: ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు రంగా రెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆదివారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో కొంతమేర రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సంక్షేమ సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి కృషి చేయాలని, అలాగే భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ని కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, కాలనీలోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేలా త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఎం.వై. రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదిత్య, ట్రెజరర్ కోటేశ్వరరావు, అడ్వైసర్లు రాములు, జలంధర్ రెడ్డి, రాజు, ప్రభు, బాలస్వామి, బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు గిరి, లీగల్ అడ్వైజర్ భాస్కర్, జాయింట్ సెక్రటరీ నరసింహారెడ్డి, నవీన్, శ్యాంసుందర్ రెడ్డి, జాయింట్ ట్రెజరర్ సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, వెంకటేశ్వర రాజ్, మొహమ్మద్ గౌస్,

కల్చరల్ సెక్రటరీ శ్రీదేవి, రామ్మూర్తి, శకుంతల, విశ్వకాంత్, సురేష్, సాయిరాం, కన్వీనర్ హరికృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పిట్లం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం

హైదరాబాద్ పెన్ పవర్: : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పిట్లం గ్రామ నూతన సర్పంచ్ కుమ్మరి శేఖర్, ఉప సర్పంచ్ అవేజ్ మరియు వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయం లో కలదు.
కావున తేదీ 22 సోమవారం నాడు ఉదయం 10:30 గంటలకు అందరూ తప్పకుండా హాజరుకావలసిందిగా మనవి.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరుకానున్నారు.
అందువల్ల మండల కేంద్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నాడు వార్డు మెంబరే నేడు గ్రామానికే సర్పంచ్

హైదరాబాద్ పెన్ పవర్: మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని గత 15 సంవత్సరాల నుండి పదవి కోసం కాకుండా పార్టీ కోసం కష్టపడి నేడు అదే పార్టీ నుండి సర్పంచిగా గెలుపొందారు.. వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కూసంగి గ్రామంలో గా యువకుడితో ఏముంటుంది అన్న వారే ఈరోజు ఆ యువకుడుకే పట్టం కట్టి గ్రామ సర్పంచ్ గా గెలిపించుకున్న గ్రామ ప్రజలు కష్టమొచ్చినా నష్టం వచ్చిన పార్టీలో ఎన్ని వడదెడుకులు ఉన్నా ఎంతమంది అడ్డుపడ్డ అన్నింటికీ ఎదురు ఉండి ధైర్యంగా ముందుకు కాంగ్రెస్ పార్టీ కోసం కొట్లాడి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా గెలిచారు.. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల పదవి ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం తెలిపారు..

గర్భిణీలు అరటి పండు తినొచ్చా?

హైదరాబాద్ పెన్ పవర్: అరటి పండ్లు.. అన్ని కాలాల్లో, అన్ని చోట్ల, అన్ని సమయాల్లో సులభంగా లభించే సూపర్ ఫుడ్. కానీ చాలా మంది ఈ పండు తినడానికి ఇష్టపడరు. అరటి పండ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోజుకు ఒకటి లేదా రెండు అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి. అరటి పండ్లు.. అన్ని కాలాల్లో, అన్ని చోట్ల, అన్ని సమయాల్లో సులభంగా లభించే సూపర్ ఫుడ్. కానీ చాలా మంది ఈ పండు తినడానికి ఇష్టపడరు. అరటి పండ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోజుకు ఒకటి లేదా రెండు అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి అందడమేకాదు గుండె ఆరోగ్యానికి కూడా అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయట. అరటిపండ్లు త్వరిత శక్తిని అందించడంలో ముందంజలో ఉంటాయి. ఇందులోని సహజ చక్కెర, ఫైబర్ కంటెంట్ రోజంతా అవసరమైన శక్తిని అందిస్తుంది. తద్వారా అలసట తగ్గుతుంది. అరటిపండ్లు శరీరానికి మాత్రమే కాకుండా మనసుకు కూడా మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ట్రిప్టోఫాన్ అనే పదార్థం మంచి అనుభూతిని కలిగించే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇనుము లోపం ఉన్న రక్తహీనత ఉన్నవారికి అరటిపండ్లు చాలా మంచివి. ఇందులో ఇనుము పుష్కలంగా ఉండటం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ పండు తినడం వల్ల విటమిన్ బి6, విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, ఫ్లూ వంటి కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. అదేవిధంగా అరటిపండ్లలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ముడతలను తగ్గిస్తాయి. అంతే కాదు ఇది ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలకు అరటిపండ్లు చాలా మంచివి. ప్రతిరోజూ రెండు అరటిపండ్లు తినడం వల్ల బిడ్డకు, తల్లి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

వర్కవుట్స్ ఏ టైమ్‌లో చేస్తున్నారు?

హైదరాబాద్ పెన్ పవర్: ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి. కానీ, చాలామందిని వేధించే అతిపెద్ద సందేహం ఏంటంటే.. వ్యాయామం ఎప్పుడు చేయాలి? పొద్దున్నే నిద్రలేచి చెమట చిందించాలా లేక రోజంతా పనులు ముగించుకుని రాత్రి పూట జిమ్‌కు వెళ్లాలా? ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి. కానీ, చాలామందిని వేధించే అతిపెద్ద సందేహం ఏంటంటే.. వ్యాయామం ఎప్పుడు చేయాలి? పొద్దున్నే నిద్రలేచి చెమట చిందించాలా లేక రోజంతా పనులు ముగించుకుని రాత్రి పూట జిమ్‌కు వెళ్లాలా? ఏ సమయంలో వర్కవుట్ చేస్తే త్వరగా బరువు తగ్గుతారు? ఏది మన బాడీకి ఎక్కువ ఎనర్జీని ఇస్తుంది? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉదయం వేళ వ్యాయామం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉదయాన్నే వర్కవుట్ ముగించుకుంటే, రోజంతా ఇతర పనులపై దృష్టి పెట్టవచ్చు. దీనివల్ల వ్యాయామం మిస్ అయ్యే అవకాశం తక్కువ. ఉదయం ఎండలో లేదా తాజా గాలిలో వ్యాయామం చేయడం వల్ల రాత్రి పూట గాఢ నిద్ర పడుతుంది. రోజంతా చురుగ్గా ఉండటానికి, మెటబాలిజం రేటు పెరగడానికి ఉదయం వర్కవుట్స్ ఎంతగానో తోడ్పడతాయి. కొందరికి రాత్రి పూట వ్యాయామం చేయడం వల్ల అద్భుతమైన ఫలితాలు వస్తాయి. రోజంతా ఆహారం తీసుకోవడం వల్ల సాయంత్రం వేళ మన శరీరంలో ఎనర్జీ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల బరువులు ఎత్తడం లేదా కఠినమైన వ్యాయామాలు చేయడం సులభం అవుతుంది. ఆఫీస్ టెన్షన్లు, ఇంటి పనుల ఒత్తిడి తర్వాత రాత్రి చేసే వర్కవుట్ మనసును తేలికపరుస్తుంది. ఉదయం బాడీ కొంచెం స్టిఫ్ గా ఉంటుంది. అదే సాయంత్రం అయితే కండరాలు వేడెక్కి ఉండటం వల్ల గాయాలయ్యే ముప్పు తక్కువ. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. ఉదయం లేదా రాత్రి అనేదాని కంటే ఏ సమయంలో వ్యాయామం చేసినా, దాన్ని రోజూ క్రమం తప్పకుండా చేస్తున్నారా లేదా అన్నదే ప్రధానం. బరువు తగ్గాలనుకునే వారు ఉదయం వ్యాయామం చేయడం మంచిది. ఉదయం ఖాళీ కడుపుతో చేసే కార్డియో వ్యాయామాలు ఫ్యాట్ బర్న్ చేయడానికి మేలని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. కండరాల పుష్టి కోసం వ్యాయామం చేయాలనుకుంటే సాయంకాలమే మంచి సమయం. సాయంత్రం వేళ వర్కవుట్ చేయడం వల్ల శరీరపుష్టి సాధ్యమవుతుంది. చివరిగా నిపుణులు చెప్పేది ఒక్కటే.. మీ జీవనశైలికి, మీ శరీర తత్వానికి ఏ సమయం సెట్ అవుతుందో అదే మీకు బెస్ట్ టైమ్. అయితే నిద్రకు కనీసం రెండు మూడు గంటల ముందే రాత్రి వ్యాయామాన్ని ముగించడం మంచిది, లేదంటే నిద్ర పట్టడం కష్టమవుతుంది.

శీతాకాలంలో పచ్చి ఉల్లిపాయలు తింటున్నారా..?

హైదరాబాద్ పెన్ పవర్: పచ్చి ఉల్లిపాయలు కేవలం రుచిని మాత్రమే కాదు, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడి, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సల్ఫర్ సమ్మేళనాలు రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, హీట్ స్ట్రోక్ నుండి రక్షిస్తాయి. ఆహారంలో పచ్చి ఉల్లిపాయలు లేకపోతే చాలామందికి భోజనం అసంపూర్ణంగా అనిపిస్తుంది. సైడ్ డిష్ అయినా, సలాడ్ అయినా, ఉల్లిపాయలు ఆహారానికి క్రంచీనెస్, రుచి, తాజాదనాన్ని అందిస్తాయి. ఉల్లిపాయలను రోటీ, బిర్యానీలతో చాలామంది తీసుకుంటారు. ఇవి సాధారణ ఆహారాల రుచిని కూడా పెంచుతాయి. చాలా మంది పచ్చి ఉల్లిపాయలు తినడానికి ఇష్టపడతారు. కానీ, అవి నిజంగా ఉపయోగకరంగా ఉంటాయా..? లేదా ఎప్పుడైనా హానికరం అవుతాయా..? అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇవి ఆరోగ్యానికి మంచిదేనా? పచ్చి ఉల్లిపాయలలోని ఫైబర్, ప్రీబయోటిక్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి. ఇవి పేగులలోని బ్యాక్టీరియాను పోషిస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. సున్నితమైన జీర్ణ ప్రక్రియను ప్రోత్సహిస్తాయి. పచ్చి ఉల్లిపాయలలో విటమిన్ సి, బలమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి ఉల్లిపాయలలో సహజంగా చల్లబరిచే గుణాలు ఉన్నాయి. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేడి వాతావరణంలో హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉల్లిపాయలలోని సల్ఫర్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. ఇవి ముఖ్యంగా రోజువారీ ఆహారంలో చేర్చుకున్నప్పుడు మంచి గ్లూకోజ్ నియంత్రణకు సహాయపడతాయి. పచ్చి ఉల్లిపాయలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బులను మెరుగుపరుస్తాయి. వాటిలోని యాంటీఆక్సిడెంట్లు గుండె సంబంధిత పనితీరును ప్రభావితం చేస్తాయి. మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలు



గుండెపోటు వచ్చిన వెంటనే ఇలా చేస్తే.. ప్రాణం పదిలమే!

హైదరాబాద్ పెన్ పవర్: గుండెపోటు లక్షణాలు మగవారికన్నా ఆడవారిలో భిన్నంగా ఉండొచ్చు. నిజానికి పురుషులతో పోలిస్తే మహిళలకు గుండె జబ్బు ముప్పు తక్కువ. దీనికి కారణం ఈస్ట్రోజన్ రక్షణ. కానీ నెలసరి నిలిచిన తర్వాత ఈస్ట్రోజన్ మోతాదులు తగ్గటం వల్ల గుండె జబ్బు ముప్పూ పెరుగుతుంది. గుండెపోటు లక్షణాలు మగవారికన్నా ఆడవారిలో భిన్నంగా ఉండొచ్చు. నిజానికి పురుషులతో పోలిస్తే మహిళలకు గుండె జబ్బు ముప్పు తక్కువ. దీనికి కారణం ఈస్ట్రోజన్ రక్షణ. కానీ నెలసరి నిలిచిన తర్వాత ఈస్ట్రోజన్ మోతాదులు తగ్గటం వల్ల గుండె జబ్బు ముప్పూ పెరుగుతుంది. పైగా వీరిలో ఛాతీ నొప్పికి బదులు ఏదో తెలియని నిస్సత్తువ, తల తేలిపోవటం, కడుపు నొప్పి.. మెడ, భుజాలు, వీపులో నొప్పి వంటి లక్షణాలు పొడసూపొచ్చు. కొన్నిసార్లు కేవలం ఆయాసం మాత్రమే ఉండొచ్చు. సరైన కారణమేదీ లేకుండా శ్వాస తీసుకోవటం కష్టంగా అనిపించొచ్చు. కాబట్టి వీటినీ హెచ్చరిక సంకేతాలుగానే చూడాలి. గుండెపోటు వచ్చినప్పుడు అందరూ చాలా భయపడతారు. అయితే గుండెపోటు సమయంలో సరైన చర్యలు తీసుకుంటే ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. కాబట్టి, ఎవరికైనా గుండెపోటు వచ్చినప్పుడు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించాలి. ఎంత త్వరగా వైద్య సహాయం అందితే బతికే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంది. గుండెపోటు వల్ల మరణాల రేటు 5 నుంచి 10 శాతం వరకు ఉంటుంది. సంబంధిత వ్యక్తిలో గుండెపోటు లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తే, వెంటనే అతన్ని ఆసుపత్రిలో చేర్చాలి. గోల్డెన్ అవర్ సమయంలో వ్యక్తికి చికిత్స అందితే అతని ప్రాణాలను కాపాడవచ్చు. అందుకే గుండెపోటు వచ్చినప్పుడు గోల్డెన్ అవర్ చాలా ముఖ్యమైనది. దీనితో పాటు గుండెపోటును నివారించడానికి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం అవసరం. దీనితో పాటు జీవనశైలిలో మార్పులు కూడా అవసరం. గుండెపోటు వస్తే రోగికి వెంటనే జ్యూ= ఇవ్వాలి. ఇది రోగి ప్రాణాలను కూడా కాపాడుతుంది. దీనితో పాటు గుండెపోటును నివారించడానికి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం అవసరం.

‘ఫుడ్ నాయిస్’ అంటే తెలుసా?

హైదరాబాద్ పెన్ పవర్: మీరు ఎప్పుడైనా గమనించారా? ఇప్పుడే భోజనం పూర్తి చేస్తారు.. కానీ మరో పది నిమిషాలకే ఏదైనా స్నాక్స్ తింటే బాగుండు అనిపిస్తుంది. టీవీ చూస్తున్నా, పనిలో ఉన్నా, చివరకు నిద్రపోవడానికి ముందు కూడా మెదడులో ఏదో ఒక వంటకం తలపులు మెదులుతూనే ఉన్నాయా? అయితే మీరు ‘ఫుడ్ నాయిస్’ బారిన పడ్డారని అర్థం. ఇది ఆకలి కాదు, ఒక రకమైన మానసిక స్థితి. దీని వల్ల తెలియకుండానే మీరు అధిక బరువు, ఇతర ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంది. అసలు ఈ ఫుడ్ నాయిస్ అంటే ఏంటి? సాధారణంగా మనకు ఆకలి వేసినప్పుడు శరీరం సిగ్నల్స్ ఇస్తుంది. కానీ ఫుడ్ నాయిస్ ఉన్నవారిలో ఆకలితో సంబంధం లేకుండా మెదడు నిరంతరం “ఏదైనా తిను.. అది తింటే బాగుంటుంది.. ఇది తింటే బాగుంటుంది” అని అరుస్తున్నట్లుగా అనిపిస్తుంది. దీన్నే నిపుణులు ‘ఫుడ్ ప్రీఆక్యుపేషన్’ అని కూడా అంటారు. మీరు ఏదైనా ముఖ్యమైన పనిలో ఉన్నా సరే, మీ మెదడులో బిర్యానీనో లేదా పిజ్జానో మెదులుతూనే ఉంటుంది. దీనివల్ల ఏకాగ్రత దెబ్బతింటుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు లేదా బోర్ కొట్టినప్పుడు ఈ ‘నాయిస్’ మరింత పెరుగుతుంది. ఆ సమయంలో మీరు కడుపు నింపుకోవడానికి కాదు, ఆ ఆలోచనను ఆపడానికి తింటారు. ఆకలి లేకపోయినా తింటూ ఉండటం వల్ల క్యాలరీలు పెరిగిపోయి ఊబకాయం వస్తుంది. దీనివల్ల డయాబెటిస్ వంటి సమస్యలు చుట్టుముడతాయి. మన మెదడులోని డోపమైన్ అనే హార్మోన్ దీనికి ప్రధాన కారణం. మనం ఏదైనా రుచికరమైన ఆహారం తిన్నప్పుడు మెదడుకు ఆనందం కలుగుతుంది. ఆ ఆనందం కోసం మెదడు పదే పదే మిమ్మల్ని ఆహారం వైపు ఉసిగొల్పుతుంది. కొంతమందిలో జన్యుపరమైన కారణాల వల్ల లేదా సరైన నిద్ర లేకపోవడం వల్ల కూడా ఈ ఫుడ్ నాయిస్ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ముఖ్యంగా తినేటప్పుడు టీవీ, ఫోన్ చూడకుండా కేవలం ఆహారంపైనే దృష్టి పెట్టకూడదు. మీ ఆహారంలో ప్రోటీన్ మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటే కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది, తద్వారా అనవసర ఆలోచనలు తగ్గుతాయి. ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా లేదా మెడిటేషన్ చేయాలి. ఒక్కోసారి దాహాన్ని కూడా మెదడు ఆకలిగా పొరబడుతుంది. అందుకే నీరు ఎక్కువగా తాగడం మేలు. తిండి మీద ధ్యాస ఉండటం తప్పు కాదు, కానీ అది మీ నియంత్రణ దాటిపోతేనే ప్రమాదం. ఒకవేళ మీరు కూడా నిరంతరం ఈ ‘ఫుడ్ నాయిస్’తో ఇబ్బంది పడుతుంటే, నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

నిద్ర లేచిన వెంటనే తలనొప్పి వస్తుందా?



హైదరాబాద్ పెన్ పవర్: శీతాకాలంలో చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి తేలికగా ఉండవచ్చు.. లేదంటే రోజంతా ఇబ్బంది పెట్టొచ్చు! కానీ ఇలా ఉదయం పూట వచ్చే తల నొప్పిని విస్మరించకూడదు. ఎందుకంటే ఇది మీరు తినే ఆహారాల వల్ల లేదా శరీరంలో పోషకాల కొరత వల్ల సంభవించవచ్చు. శీతాకాలంలో చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి తేలికగా ఉండవచ్చు.. లేదంటే రోజంతా ఇబ్బంది పెట్టొచ్చు! కానీ ఇలా ఉదయం పూట వచ్చే తల నొప్పిని విస్మరించకూడదు. ఎందుకంటే ఇది మీరు తినే ఆహారాల వల్ల లేదా శరీరంలో పోషకాల కొరత వల్ల సంభవించవచ్చు. శీతాకాలంలో శరీర జీవక్రియ మందగిస్తుంది. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. అంతే కాదు రోజువారీ ఆహారంలో పోషకాలు లేకపోవడం వల్ల కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మీరు ప్రతి ఉదయం నిద్ర లేచిన వెంటనే తలనొప్పి వస్తే దానిని తేలికగా తీసుకోకపోవడమే బెటర్. ఇది మీ శరీరానికి సరైన పోషకాహారం, సమతుల్య ఆహారం అవసరమని చెప్పే సంకేతం కావచ్చు. మీకూ ఇలాంటి తలనొప్పి వస్తుందా? ఐతే దీనిని నివారించడానికి ఏ రకమైన ఆహారాలు తినాలో ఇక్కడ తెలుసుకుందాం.. ఆహారంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు లోపించడం వల్ల ఇది జరుగుతుంది. ముఖ్యంగా మెగ్నీషియం లోపం వల్ల నరాల మీద ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యలను పెంచుతుంది. విటమిన్ బి2, బి12 లోపం కూడా ఈ సమస్యకు కారణమే. అంతే కాదు శీతాకాలంలో తక్కువగా నీరు తాగకపోవడం, ఆహారంలో ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు లేకపోవడం వల్ల కూడా ఈ తలనొప్పి వస్తుంది. ఉదయం తలనొప్పి తగ్గాలంటే పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు తినాలి. మెగ్నీషియం కోసం బాదం, గుమ్మడికాయ గింజలు, పాలకూర, అరటిపండ్లు తిపాలి. ఇవి నరాలను సడలించి నొప్పిని తగ్గిస్తాయి. విటమిన్లు బి12, బి2 కోసం గుడ్లు, పాలు, పెరుగు, తృణధాన్యాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఈ రకమైన ఆహారాలు మెదడుకు శక్తిని అందిస్తాయి. ఉదయం పూట కనిపించే బద్ధకాన్ని కూడా తగ్గిస్తాయి. ఇనుము కోసం పాలకూర, బెల్లం, చిక్‌పీస్, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. ఎందుకంటే ఇవి రక్తంలో సరైన ఆక్సిజన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల కోసం వాల్‌నట్స్, అవిసె గింజలు, చియా గింజలు అద్భుతమైన ఎంపికలు. ఈ ఆహారాలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. తలనొప్పిని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఫైనల్‌లో భారత్ ఓటమి.. అండర్-19 ఆసియా కప్ విజేతగా పాకిస్తాన్

హైదరాబాద్ పెన్ పవర్: దుబాయ్: అండర్-19 ఆసియా కప్ విజేతగా పాకిస్థాన్ నిలిచింది. టోర్నీ ఆసాంతం జైత్రయాత్ర సాగించిన భారత్ కీలకమైన చివరి పోరులో చేతులేత్తేసింది. దీంతో ఆదివారం (డిసెంబర్ 21) దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచులో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన పాకిస్థాన్ 191 పరుగుల భారీ తేడాతో ఇండియాపై గెలుపొందింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. యువ బ్యాటర్ సమీర్ మిన్హాస్ (172) సెంచరీతో చెలరేగగా.. అహ్మద్ ఉస్సేన్ (57) హాఫ్ సెంచరీతో రాణించి జట్టుకు భారీ స్కోర్ అందించారు. భారత బౌలర్లలో దీపేష్ దేవేంద్రన్ 3 వికెట్లు పడగొట్టగా.. ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం 348 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా 26.2 ఓవర్లలో156 పరుగులకే ఆలౌట్ అయ్యింది. భారత యువ కెరటాలు వైభవ్ సూర్యవంశీ (22), అభిజ్ఞాన్ కుండు (13, కెప్టెన్ ఆయూష్ మాత్రే (2) సహా అందరూ విఫలం కావడంతో టీమిండియా కుర్రాళ్లకు ఓటమి తప్పలేదు. పాక్ బౌలర్లలో అలీ రజా 4 వికెట్లుతో ఇండియా పతనాన్ని శాసించగా.. మహ్మద్ సయ్యం, అబ్దుల్ సుభాన్, హుజైఫా అహ్సాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో టోర్నీ మొత్తం విజయాలతో దూసుకెళ్లిన ఇండియా కుర్రాళ్లు చివరి అంకంలో ఓడి ఒట్టి చేతులోనే నిరాశగా ఇంటి ముఖం పట్టారు.

అండర్-19 ఆసియా కప్ ఫైనల్... టీమిండియా ముందు కొండంత టార్గెట్

- దుబాయ్ వేదికగా అండర్-19 ఆసియా కప్ ఫైనల్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్
- 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగులు చేసిన పాక్
- 172 పరుగులతో భారీ సెంచరీ చేసిన పాక్ ఓపెనర్ సమీర్
- లక్ష్యఛేదనలో 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన భారత్

హైదరాబాద్ పెన్ పవర్: దుబాయ్ వేదికగా జరుగుతున్న అండర్-19 ఫైనల్ పోరులో భారత్ ముందు పాకిస్థాన్ కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్ లో భారత కుర్రాళ్ల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. అదే పెద్ద పొరపాటు అయింది. భారత బౌలర్లను చీల్చిచెండాడిన పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ 113 బంతుల్లో 172 పరుగులతో మాసివ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడి స్కోరులో 17 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. ఉస్మాన్ ఖాన్ 35, అహ్మద్ హుస్సేన్ 56 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, హెనిల్ పటేల్ 2, ఖిలన్ పటేల్ 2, కనిష్క్ చౌహాన్ 1 వికెట్ తీశారు. అనంతరం, 348 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలో దిగిన భారత్ 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో చకచకా 26 పరుగులు చేసినా, అలీ రజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అంతకుముందే, కెప్టెన్ ఆయుష్ మాత్రే (3) తొలి వికెట్ రూపంలో వెనుదిరిగాడు. వన్ డౌన్ లో వచ్చిన ఆరోన్ జార్జ్ 16, విహాన్ మల్హోత్రా 7 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. ప్రస్తుతం భారత్ స్కోరు 7 ఓవర్లలో 4 వికెట్లకు 59 పరుగులు. భారత్ ఇంకా 43 ఓవర్లలో 289 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 6 వికెట్లు మాత్రమే ఉన్నాయి.

టీ20 జట్టు నుంచి తప్పించడంపై గిల్ కు ముందే చెప్పిన బోర్డు

- జట్టు ప్రకటనకు ముందే ఫోన్ కాల్ చేసినట్లు బీసీసీఐ వెల్లడి
- గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో చివరి రెండు మ్యాచ్ లకు గిల్ దూరం
- దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్న టీమిండియా కెప్టెన్

హైదరాబాద్ పెన్ పవర్: టీమిండియా వన్డే జట్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ కు టీ20 వరల్డ్ కప్ జట్టులో చోటుదక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ విషయంలో గిల్ తో తాము టచ్ లో ఉన్నామని, టీ20 జట్టు కూర్పుపై ముందే ఫోన్ చేసి చెప్పామని బీసీసీఐ పేర్కొంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఇటీవలి దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ లో చివరి రెండు మ్యాచ్ లకు గిల్ అందుబాటులో లేడు. పేలవమైన ప్రదర్శనకు తోడు గాయం కారణంగా గిల్ ను తుది జట్టు నుంచి తప్పించారు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ కోసం బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది. అదే సమయంలో అహ్మదాబాద్ నుంచి గిల్ చండీగఢ్ కు బయలుదేరాడు. జట్టులో కూర్పు, సమతూకం కోసం గిల్ ను పక్కన పెడుతున్నట్లు బీసీసీఐ వర్గాలు ఆయనకు ఫోన్ లో సమాచారం అందించారు.ఆసియాకప్ సందర్భంగా టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన గిల్.. 15 మ్యాచ్ లు ఆడి కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. టీ20 ఫార్మాట్ లో గిల్ స్ట్రైక్ రేట్ ఆశించిన స్థాయిలో లేదు. ఈ క్రమంలోనే సెలక్టర్లు అతడిని పక్కనపెట్టారు. టీ20 జట్టులో చోటు దక్కకపోవడంతో గిల్ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ హజారే టోర్నమెంట్‌లో పంజాబ్ తరఫున ఆడనున్నాడు.

జపాన్ లో మన స్టార్స్ కి హార్డ్ కోర్ ఫ్యాన్స్.. ఎందుకింత క్రేజ్?

రుక్మిణి వసంత్ ఎరుపు జాతి సమిష్టిలో ఆశ్చర్యపరిచింది, శైలి లక్ష్యాలను నిర్దేశిస్తుంది

ఈ మధ్య కాలంలో టాలీవుడ్ స్టార్స్ కు జపాన్ సెకండ్ హోమ్ లా మారిపోయింది. మన హీరోలు సినిమా ప్రమోషన్ల కోసం అక్కడికి వెళ్లడమే కాదు, అక్కడి నుంచి అభిమానులు మన హీరోలను చూడటానికి ఇండియాకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటికి మొన్న రామ్ చరణ్ కోసం జపాన్ లేడీ ఫ్యాన్స్ హైదరాబాద్ వచ్చి సందడి చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఒకప్పుడు కేవలం బాలీవుడ్ సినిమాలకే పరిమితమైన ఓవర్సీస్ క్రేజ్, ఇప్పుడు టాలీవుడ్ పాన్ ఇండియా సినిమాలతో జపాన్ లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. గతంలో సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలకు జపాన్, మలేషియా వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉండేది. అయితే మలేషియాలో తమిళ జనాభా ఎక్కువ ఉండటం వల్ల అది సాధ్యపడింది. కానీ జపాన్ పరిస్థితి వేరు. అక్కడ పూర్తిగా జపనీస్ ప్రజలే ఉంటారు. భాష, సంస్కృతి వేరైనా మన తెలుగు హీరోల మేనరిజమ్స్ ను, ఎమోషన్స్ ను వారు విపరీతంగా ప్రేమించడం నిజంగా విశేషం. మన మాస్ ఎలిమెంట్స్ అక్కడి ప్రేక్షకులకు కొత్త కిక్ ఇస్తున్నాయి. ఈ క్రేజ్ వెనుక ఉన్న ప్రధాన కారణం మాత్రం దర్శకధీరుడు రాజమౌళి అనే చెప్పాలి. బాహుబలి సిరీస్ తో జపాన్ బాక్సాఫీస్ తలుపులు బద్దలు కొట్టిన జక్కన్న, అక్కడి ప్రేక్షకులకు మన సినిమా రుచి చూపించారు. రీసెంట్ గా 'బాహుబలి: ఎపిక్' పేరుతో రెండు భాగాలను కలిపి రిలీజ్ చేసినప్పుడు, ప్రమోషన్ కోసం ప్రభాస్ స్వయంగా జపాన్ వెళ్లారు. అక్కడ రెబల్ స్టార్ కు లభించిన స్వాగతం చూస్తే టాలీవుడ్ రేంజ్ ఏంటో అర్థమవుతుంది. 'ఈగ' సినిమా లేట్ గా రిలీజ్ అయినా సరే, అది కూడా అక్కడ మంచి విజయం సాధించింది.

ఇక ' ' సినిమాతో ఈ మేనియా పీక్స్ కు వెళ్లింది. ఎన్టీఆర్, రామ్ చరణ్ లకు అక్కడ ఇప్పుడు హార్డ్ కోర్ ఫ్యాన్ బేస్ ఉంది. నాటు నాటు స్టెప్పులు, వారి ఎమోషనల్ బాండింగ్ జపనీస్ ఆడియెన్స్ ను కట్టిపడేసింది. ఈ ఇంపాక్ట్ ఎంతలా ఉందంటే, ఎన్టీఆర్ నటించిన 'దేవర', 'వార్ 2' సినిమాలు కూడా అక్కడ మంచి కలెక్షన్స్ రాబట్టి, జనాలను ఎట్రాక్ట్ చేశాయి. కేవలం వీరిద్దరే కాకుండా, 'పుష్ప' సిరీస్ తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా జపాన్ లో తనదైన ముద్ర వేశారు. బన్నీ స్వాగ్ కు అక్కడి యూత్ ఫిదా అయిపోయారు.

రాజమౌళి వేసిన బాటలో ఇప్పుడు మన స్టార్స్ అందరూ నడుస్తున్నారు. ఆయన తీసిన గ్రాండ్ స్కేల్ సినిమాల వల్లే ఈరోజు మన హీరోలకు అక్కడ మార్కెట్ ఓపెన్ అయ్యింది. జపాన్ ప్రేక్షకులు కేవలం యాక్షన్ మాత్రమే కాదు, మన సినిమాల్లోని డ్రామాను కూడా ఎంజాయ్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అక్కడ మన సినిమాల రిలీజ్ ఇంకా గ్రాండ్ గా ఉండబోతోంది.

ముఖ్యంగా రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్ లో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' సినిమా కోసం జపాన్ ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ రేంజ్ లో ఉండబోయే ఈ సినిమాతో జపాన్ లో టాలీవుడ్ మార్కెట్ నెక్స్ట్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. మొత్తానికి మనోళ్లు లోకల్ బాక్సాఫీస్ నే కాదు, గ్లోబల్ ఆడియెన్స్ ను కూడా తమ అదుపులోకి తెచ్చుకుంటున్నారు.

భాగ్యశ్రీ బోర్స్ తాజా ఫోటోషూట్ ట్రెండీగా మారింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965